ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 24 ఆగస్టు 2017 | 16 పేజీలు



అంతా వారే.. అన్నీ వారే..

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్ల హల్‌చల్

అడ్డుకట్ట వేయటంలో వైఫల్యం

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, న్యూస్‌టుడే

పారదర్శకతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అక్రమార్జనకు అలవాటు పడిన అధికారులకు తాఖీదులు, అడుగడుగునా తనిఖీలంటూ అధికారుల్లో దడపుట్టిస్తోంది. ఇంత జరుగుతున్నా కొన్ని కార్యాలయాల్లో మాత్రం ధోరణి మారటం లేదు. తప్పులను కప్పిపుచ్చుకోవడం అలవాటైన అధికారుల అడ్డగోలు వైఖరికి అడ్డు లేకుండా పోతోంది. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఏజెంట్ల హవా కొనసాగుతోందన్న ఆరోపణలున్నాయి. అన్ని పనులూ వారే చక్కబెడుతున్నారు. ఇక్కడ దళారులు లేనిదే ఏ పనీ జరగదని బాధితులంటున్నారు. అధికారులనడిగితే మాత్రం తాము దళారులనాశ్రయించవద్దని చెబుతూనే ఉన్నామంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై 'న్యూస్‌టుడే' పరిశీలనలో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి.

'భూ, ఆస్తి, ఇతర అన్ని రకాల రిజిస్ట్రేషన్‌ల కోసం దరఖాస్తు చేసుకొని స్టాంపు డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు కట్టి దస్తావేజులు సమర్పిస్తే గరిష్ఠంగా వారం రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఎంతో సంక్లిష్టమైన సందర్భాల్లో తప్ప దీన్ని ఆపే హక్కు, అధికారం ఆ శాఖాధికారులకు ఉండదు'.. ఇది అధికారులు చెప్పే మాట. వివాహ నమోదు రుసుము రూ.200 దరఖాస్తు చేసుకొని సవివరంగా ఆధారాలు చూపి రెండు రోజుల్లో సబ్ రిజిస్ట్రార్ నుంచి ధ్రువపత్రం తీసుకోవచ్చు. ఇదంతా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తే జరిగే ప్రక్రియే. ఇలా అయితే దళారీ వ్యవస్థ ఎలా బతుకుతుంది? వారిని ఆశ్రయిస్తే వివాహ నమోదు ధ్రువపత్రం రావడానికి నెల రోజుల సమయం పడుతుంది. లేకపోతే ఎప్పుడొస్తుందో ఎవరికీ తెలియదు. పైన పేర్కొన్నవే కాదు మిగిలిన అన్ని పనులూ అంతే. ప్రభుత్వ నియమ నిబంధనలన్నీ పాటించినా.. దళారీ లేకుంటే అక్కడ ఒక్క పనీ జరగని పరిస్థితి. ప్రభుత్వ సేవలు ఇక్కడ నేరుగా వినియోగదారుడికందవు. ఇది జరగాలంటే అధికారులతో పరిచయం ఉన్న వ్యక్తయినా అయి ఉండాలి. పరపతి కలిగిన వారైనా అయ్యుండాలి. సామాన్యులకైతే ఈ రెండూ ఉన్న దళారే దిక్కు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన దస్తావేజు లేఖరుల కార్యాలయాలే అక్కడ జరిగే లోటుపాట్లకు తిరుగులేని నిదర్శనాలు. పేరున్న లేఖరి దినసరి ఆదాయం ఇక్కడ రూ.వేలల్లోనే ఉంటుందటే

మిగతా 2లో

అన్న వచ్చాడంటే పని అయినట్లే..

కార్యాలయం సమీపంలో ఉన్న ఓ ఏజెంటు కార్యాలయం రెండు కంప్యూటర్‌లతో నలుగురు ఉద్యోగులతో నిత్యం కళకళలాడుతూ కనిపిస్తుంటుంది. ఓ ఇద్దరు వ్యక్తులు తరచూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనికీ బయటకూ తిరుగుతూ ఉంటారు. ఎవ్వరు వెళ్లినాకాని పనులు వారు ఒక్కసారి లోపలికి వెళ్లి వస్తే అయిపోతుంటాయి. ఈ ఇద్దరిలో ముఖ్యంగా అందరూ 'అన్న' అని పిలిచే వ్యక్తి చుట్టూ దస్త్రాలు పట్టుకుని పడిగాపులు కాసే వినియోగదారులుంటారు. అతడి చేతికి దస్త్రం ఇచ్చామంటే పని అయిపోయినట్టే అని చాలా మంది భావిస్తుంటారు. నేరుగా వెళ్తే నెలలైనా కాని పనులు అన్న చేతిలో పడితే అరగంటలో కొలిక్కొస్తాయి. కాకపోతే ఖర్చే కొంచెం ఎక్కువ. పేరుకు ప్రైవేటు దస్తావేజు. కార్యాలయంలో అధికారులకు ఏమాత్రం తీసిపోరు. అవసరమైతే ఏళ్లకిందటి స్టాంపు పేపరునైనా పుట్టించగలరు. ఎప్పుడు రాసిన దస్తావేజునైనా ఇప్పుడు తయారుచేయగలరు. ఇదంతా బహిరంగా రహస్యమే అయినా ఏ ఒక్కరూ ఈ అంశంపై మాట్లాడరు.



పాల్వంచ - కొత్తగూడెం రహదారిలో భారీ వర్షంతో నిలిచిన వాహనాలు

పాల్వంచలో భారీ వర్షం
వివరాలు 6లో



వివరాలు 7వ పేజీలో

19మంది విద్యార్థినులకు అస్వస్థత

అశ్వారావుపేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం కలుషిత ఆహారం తిని 19బాలికలు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో అయిదుగురిని భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. పాలు తాగిన తర్వాత విద్యార్థులు అస్వస్థత బారినపడ్డారు. ఆసుపత్రిలో విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే పరామర్శించారు.

-అశ్వారావుపేట, న్యూస్‌టుడే

ఖాళీల పరంపర

రెండు జిల్లాల్లో ఖాళీ అవుతున్న ఎంపీడీవో పోస్టులు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎంపీడీఓ పోస్టులు ఖాళీ అవుతున్నాయి. ప్రతి నెలా ఒకరిద్దరు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. మరోపక్క కొత్తగా ఎవరినీ నియమించనందున ఇన్‌ఛార్జిల పాలన కొనసాగుతోంది. ఐదేళ్లుగా బదిలీలు లేకపోవటంతో ఒకే మండలంలో కొనసాగుతున్నారు. దీంతో ఆయా మండలాల్లో వీరిపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో పనిచేయలేకపోతున్నామని, సాధారణ బదిలీలు చేయాలని కొంతకాలంగా ఎంపీడీఓలు కోరుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక మహిళా ఎంపీడీఓను వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులో ఉన్న ఎమ్మెల్యే ఒకరు రెండు జిల్లాల అధికారులపై తీవ్ర స్థాయిలో

మిగతా 2లో

రుణమో.. రామచంద్రా..



ఖరీఫ్ రుణ మంజూరులో ఆలస్యం

రెన్యువల్‌కే ప్రాధాన్యం

ప్రైవేటు వడ్డీల వైపు రైతుల చూపు

ఈనాడు, ఖమ్మం

ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియ మందగమనంలో కొనసాగుతోంది. ఏటా ఖరీఫ్ సీజన్ రోహిణికార్తె నుంచే ప్రారంభమవుతుంది. వేసవిలో దుక్కులతోపాటు ఆరుతడి పంటలు వేయడానికి కావాల్సిన ఏర్పాట్లలో రైతులుంటారు. వరుణుడి రాకను దృష్టిలో ఉంచుకొని విత్తనాలు విత్తుతుంటారు. ఖమ్మం జిల్లాలో 1,43,633 హెక్టార్లలో, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 2,50,285 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. దీనిలో వరి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 14,018 హెక్టార్లలో వేయగా, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 41,370 ఎకరాల్లో వేశారు. వీటికి సంబంధించిన పెట్టుబడి ఖర్చు తప్పనిసరి. ఉభయ జిల్లాలో రుణ గ్రహీతలు సుమారు 3.50 లక్షల మంది ఉంటారన్నదీ అధికారిక లెక్కలు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో ఉన్న రైతుల సంఖ్య 3.53 లక్షల వరకు ఉంది. ఉభయ జిల్లాల్లో 1,080 మంది మాత్రమే పెద్ద రైతులు ఉన్నారు. మిగతావారు ఎక్కువ సంఖ్యలో సన్న, చిన్న, మధ్యతరహా వారే. వీరికి పెట్టుబడి సమస్య నెలకొంటోంది. ఏటా బ్యాంకులు రుణం ఇవ్వడం ఆనవాయితీ అయినా ఆలస్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో..

బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక మండలాల్లో ఖరీఫ్ రుణాలు నామమాత్రంగా ఇస్తున్నారు. రుణమాఫీ విషయంలో ఇబ్బందులు తదితర కారణాలతో ఈ పరిస్థితి

మిగతా 2లో

కామేపల్లి మండలానికి చెందిన ఈమె పేరు బి.భాగ్యలక్ష్మీ. నాలుగు ఎకరాల భూమి ఉంది. పట్టాదారు పాస్‌పుస్తకాలు రెవెన్యూ శాఖ నుంచి రాలేదు. ఏజెన్సీ నిబంధనలు అడ్డు చెబుతున్నాయి. ప్రైవేటుగా సుమారు రూ.లక్ష అప్పుగా తీసుకువచ్చారు. మిరప, పత్తి, వరి సాగు చేస్తున్నారు. రుణాలు కావాలని ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయిందని వాపోతున్నారు.



ఖాళీల పరంపర

(మొదటి పేజీ తరువాయి) ఒత్తిడి తెస్తున్నారు. ఆ ఎమ్మెల్యే దూషణలు భరించలేక అధికారులు ఎంపీడీఓను సెలవుపై వెళ్లాలని సూచించగా ఆమె సెలవు పెట్టారు. చాలా మందిది ఇదే పరిస్థితి అని సమాచారం. ఇటీవల పాలేరు నియోజకవర్గంలో ఓ ఎంపీడీఓను బదిలీ చేసేవరకు ఓ పార్టీ నాయకులు పట్టు వీడలేదు. చివరకు డీఆర్డీఏకు డిప్యుటేషన్‌పై పంపించి, మండల పరిషత్‌లో పర్యవేక్షకుడుగా పనిచేస్తున్న అధికారికి ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పోస్టులు ఖాళీగా ఉన్న మండలాలు

గుండాల, ఇల్లెందు, దమ్మపేట, బూర్గంపాడు, వెంకటాపురం, వాజేడు మండలాల్లో పనిచేసిన ఎంపీడీఓలు ఉద్యోగ విరమణ చేశారు. దీంతో అక్కడ పోస్టులు ఖాళీ కాగా ఇన్‌ఛార్జిలను నియమించారు. చర్ల ఎంపీడీఓ డిప్యుటేషన్‌పై నల్గొండ జిల్లా వెళ్లగా అక్కడా ఇన్‌ఛార్జిని నియమించారు.

కల్లూరు ఎంపీడీఓగా పనిచేస్తూ జిల్లా పరిషత్‌లో ఉప సీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కందికొండ భారతి ఈనెల 31 తేదీన ఉద్యోగ విరమణ పొందనున్నారు. దీంతో కల్లూరు ఎంపీడీఓ పోస్టు ఖాళీ అవనుంది. జిల్లా పరిషత్‌లో ఏఓ (గణాంక అధికారి) పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉండగా ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. తల్లాడ ఎంపీడీఓ శిరీష జడ్పీలో ఏఓగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనెల 31 తేదీన జడ్పీ ఉప సీఈఓ భారతి ఉద్యోగ విరమణ చేయనుండగా జడ్పీ ఉప సీఈఓ బాధ్యతలను మరొక సమర్థవంతమైన ఎంపీడీఓకు అప్పగించేందుకు అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది.

అంతా వారే.. అన్నీ వారే..

(మొదటి పేజీ తరువాయి) ఇక వేరేవారి సంగతి చెప్పనవసరం లేదు.

ప్రతి దానికీ..

ఇక్కడ ప్రతి పనికీ ఒక రేటును నిర్ణయించారు. వివాహ రిజిస్ట్రేషన్‌కు రూ.1500, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు అందాలంటే రూ.1000 అదనంగా సమర్పించుకోవాలన్న ఆరోపణలున్నాయి. భూ వివాదాలేవీ లేకుండా అంతా సక్రమమైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే కనీసం మూడువేల రూపాయలు ముట్టజెప్పాలందని బాధితులంటున్నారు. ఎంత జటిలమైనా కచ్చితంగా ఒక ఎక్కడో ఒక దగ్గర సంధి కుదరాల్సిందే. స్టాంపు పేపర్లకూ అదనంగా సమర్పిస్తేనే ఇక్కడ లభిస్తాయి. స్టాంపు వేయాలంటే సిబ్బంది చేతిలో దక్షిణ పెట్టాల్సిందే.

ముందు అభయమిస్తారు..

ఇక్కడి దందా ఎంత సాధారణమైపోయిందంటే రోజుకు సగటున 10శాతం వినియోగదారులు కూడా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించని పరిస్థితి. దరఖాస్తుదారుని దరఖాస్తులో ఉన్న సమస్యలను దళారులు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. 'ఇందులో సమస్య ఉంది. మామూలుగా అయితే ఇంత వుతుంది. మీరు కాబట్టి ఎలాగోలా ఇంతలోనే చేయిస్తాన'ంటూ అభయమిస్తున్నారు. పని కావాలన్న ఆలోచనతో బాధితులు సరేనంటున్నారు. కొందరు అధికారులు అదనపు సొమ్ముకు ఆశపడుతూ రోజులో మూడొంతుల సమయం దళారుల నుంచి వచ్చే దరఖాస్తుల పరిశీలనకే కేటాయిస్తున్నారు. 'ఇంత ఖర్చు చేస్తున్నాం దీనికోసం గొడవెందుక'న్న ధోరణితో ప్రజలు మిన్నకుంటున్నారు.



కార్యాలయం వద్ద ఏజెంట్ల హడావుడి

ఆశ్రయించొద్దు..

ఆశ్రయిస్తే మాకు సంబంధం లేదు..

డి.ఆనంద్, సబ్ రిజిస్ట్రార్

దళారులను ఆశ్రయించిన వారే దోపిడీకి గురవుతారు. ఎవరైనా నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తమ తమ పనుల నిమిత్తం రావచ్చు. ఆన్‌లైన్ ప్రక్రియలు శాఖలో మొదలుపెట్టి పారదర్శకత దిశగా అడుగులేస్తున్నాం. ఏజెంట్లను కార్యాలయానికి రావద్దనే అధికారం మాకు లేదు. ఇదివరకు దస్తావేజు లేఖరులకు లైసెన్సు కలిగి ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ నియంత్రణ కూడా లేదు. వినియోగదారులు దళారుల వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. ఆన్‌లైన్ పబ్లిక్ డేటా ఎంట్రీ ప్రవేశపెట్టి పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దళారుల వద్దకెళ్తే దోపిడీకి గురవుతారు. వారిని ఆశ్రయిస్తే కార్యాలయానికి ఎటువంటి సంబంధం లేదు.

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: ఆనందోబ్రహ్మ
మహేశ్వరీ: నేనే రాజు నేనే మంత్రి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు నేనే మంత్రి
శాంతి: లై

భద్రాద్రి రామాలయ వేళలు

ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామి వారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1,116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2,500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

- భద్రాచలం, న్యూస్‌టుడే

రుణమో.. రామచంద్రా..

(మొదటి పేజీ తరువాయి) నెలకొంది. కొంత మంది రుణాలు ఇప్పటికీ రద్దు కాలేదు. సకాలంలో వారి వివరాలు ఇవ్వకపోవడం, బకాయిలుగా చూపించడం జరుగుతోంది. సహకార సంఘం నుంచి మాత్రం ఆయా మండలాల్లో చివరి విడత రుణమాఫీ నిధులు మంజూరు చేశారు. మళ్లీ రుణాలు అందజేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో కొన్ని బ్యాంకులు రుణమాఫీ తీరిన తర్వాత బ్యాలెన్స్ వసూలు చేశారు. అనంతరం రుణాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. నానా కొర్రీలు పెడుతూ సతాయిస్తున్నారు. సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకపల్లి మండలాల్లో ఇప్పటి వరకు 40 నుంచి 50 శాతం వరకు రుణాలు మాత్రమే రైతులకు అందాయి. కొత్త వారికి అసలు రుణాలు ఇవ్వడంలేదు. పాత వాళ్లకే రెన్యూవల్ చేస్తున్నారు. నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారం బూచిగా చూపిస్తూ అర్హులకు కూడా ఇబ్బంది కలిగిస్తున్నారు.

ఖరీఫ్ రుణ లక్ష్యం?

ఖరీఫ్ రుణ లక్ష్యం: రూ.1,539 కోట్లు
జులై నెలాఖరు వరకు ఇచ్చిన రుణం: రూ. 546.6 కోట్లు
ఆగస్టులో ఇప్పటి వరకు రూ.220 కోట్లు ఇచ్చుంటారని అంచనా.

ఖమ్మం జిల్లాలో పంట సాగు వివరాలు..

పంట పేరు	సాధారణ విస్తీర్ణం(హె.)	సాగు విస్తీర్ణం(హె.)
వరి	62,154	14,018
మొక్కజొన్న	4,364	2,930
కంది	2,008	1,677
పెసర	8,268	8,912
మిరప	19,617	1,760
పత్తి	1,00,379	1,04,532
ఇతరం	39,137	9,804
మొత్తం	**2,35,927**	**1,43,633**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా..		
వరి	1,10,615	41,370
మొక్కజొన్న	11,912	12,467
కంది	3,572	3,490
పెసర	1,055	1,210
పత్తి	1,34,382	1,45,147
ఇతరం	54,991	46,600
మొత్తం	**3,16,527**	**2,50,285**

ఖమ్మం జిల్లాలో..

మధిర మండలంలోని ఓ బ్యాంకు నుంచి 21 మంది రైతులకు మాత్రమే కొత్తగా రుణాలు ఇచ్చారు. పాత రుణాలు 1,119 ఖాతాలను రెన్యూవల్ చేశారు. మధిర, చింతకాని, ఎర్రుపాలెం, బోనకల్లు, ముదిగొండ మండలాల్లో పాత రుణాలు రెన్యూవల్ చేశారు. ఫలితంగా రైతులకు ఇబ్బందిగా మారింది. కొత్త రుణాలు ఇవ్వడానికి సవాలక్ష పేచీలు పెడుతున్నారు. దీంతో చాలామంది ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వారు రూ.2 నుంచి రూ.3 వడ్డీ తీసుకుంటున్నారు. సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో ఎక్కువగా గతంలో తీసుకున్న రుణాలను రెన్యూవల్ చేస్తున్నారు. సత్తుపల్లిలో చోటుచేసుకున్న నకిలీ పాస్ పుస్తకాల ఘటన అనంతరం కొత్త రుణాలు ఇవ్వడంపై బ్యాంకులు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. వైరా, ఏన్కూరు, కారేపల్లి, జూలూరుపాడు, కొణిజర్ల మండలాల్లో పాస్‌పుస్తకాలు, పహాణీలను పరిశీలించి రుణాలు మంజూరు చేస్తున్నారు. ప్రతి మండలంలోనూ రుణాలు రెన్యూవల్ చేస్తున్నారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఖరీఫ్ రుణాలు రైతులు ఇస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలో కొన్ని బ్యాంకులు రైతులను ఇబ్బందులు పెడుతున్నాయి.

తగ్గని సాగు..

ఉభయ జిల్లాల్లో బ్యాంకులు రుణాలు రెన్యూవల్ చేయడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయి. రుణాలు సుమారు రెండు నెలల ఆలస్యం అవుతోంది. అయినప్పటికీ రైతు తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. ప్రైవేటుగా అప్పులు తీసుకువచ్చి వ్యవసాయం చేస్తున్నారు. బ్యాంకులు రుణం మంజూరులో ఆలస్యం చేస్తున్నప్పటికీ సాగు విషయంలో రైతు వెనుకంజ వేయకపోవడం గమనించాల్సిన అంశం.

కామేపల్లి మండలానికి చెందిన ఈయన పేరు వి. సత్యనారాయణ. ఏడెకరాల భూమి ఉంది. పట్టా, డిజిటల్ పహాణీలు ఉన్నాయి. గతంలో సత్యనారాయణ రుణం తీసుకోలేదు.ఈ ఏడాది రుణం కావాలని బ్యాంకుకు వెళ్లగా బ్యాంకు అధికారులు కొత్త రుణాలు ఇవ్వడంలేదని తేల్చిచెప్పారు. దీంతో ప్రైవేటుగా కమీషన్ వ్యాపారి వద్ద అప్పు తీసుకొచ్చి వ్యవసాయం చేస్తున్నారు.



శ్రీరాంహిల్స్‌లో భారీ చోరీ

తాళాలు వేసి ఉన్న రెండు నివాసాలలో దొంగతనం

వ్యాయామ అధ్యాపకుని నివాసంలో 70 తులాల బంగారం, 5 కిలోల వెండి చోరీ

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: ఖమ్మం నగరం శ్రీరాంహిల్స్ కాలనీలో తాళం వేసి ఉన్న నివాసంలో భారీ చోరీ బుధవారం వెలుగుచూసింది. స్థానికంగా నివాసం ఉండే వ్యాయామ అధ్యాపకుడు నున్నా రాధాకృష్ణ నివాసంలో ఎవరూ లేనిది గుర్తించిన దుండగులు ప్రధాన ద్వారం తాళం వద్ద పగులగొట్టి ఇంట్లో ప్రవేశించారు. భవనంలోని మూడు బెడ్‌రూంలలో దుండగులు కప్‌బోర్డులను, బీరువాలను తెరిచి బంగారం, వెండి, నగదు దోచుకెళ్లారు. రాధాకృష్ణ నర్సంపేటలో వ్యాయామ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. సోమవారం ఆయన అత్త మృతి చెందడంతో భార్య జయప్రదతో కలిసి కొత్తగూడెం వెళ్లారు. బుధవారం ఉదయం ఇంటి ప్రాంగణంలో ఊడ్చేందుకు వచ్చిన పనిమనిషి తలుపులు తీసి ఉండటం గమనించి వారికి సమాచారం అందించింది. ఇంట్లోని బీరువాల తాళాలు సైతం పగులగొట్టిన దొంగలు సుమారు 70 తులాల బంగారం, 5 కిలోల వెండి, రూ. 30వేల నగదు దోచుకున్నారు. ఇటీవల వరకు పాల్వంచలోని లాకర్‌లో ఉంచేవారమని, ఖమ్మంలో లాకర్ తీసుకుని అందులో పెట్టేందుకు తెచ్చామని బాధితులు తెలిపారు.

మరో నివాసంలోనూ..

కాలనీకి చెందిన ప్రమోద్‌రెడ్డి అనే వైద్యుని నివాసంలోనూ చోరీ జరిగింది. మంగళవారం ఉదయం ఊరి నుంచి తిరిగి వచ్చిన వైద్యుని కుటుంబం తమ ఇంటి తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవడంతో నష్టం తీవ్రత తగ్గింది. సుమారు రూ.లక్ష విలువైన వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. సమీపంలోనే ఉన్న ఈ రెండు నివాసాలలోనూ సోమవారం రాత్రే దొంగతనం జరిగినట్లు భావిస్తున్నారు. రెండు నివాసాలలోనూ పెద్దగా ఉన్న వెండి తాంబాళాలను దుండగులు వదిలేసి వెళ్లారు.

సందర్శించిన ఏసీపీ: సంఘటన స్థలాన్ని ఖమ్మం ఏసీపీ గణేశ్ సందర్శించారు. తాళాలు పగులగొట్టిన విధానం పరిశీలించి కుటుంబ సభ్యులతో, పోలీసు అధికారులతో మాట్లాడారు. అనంతరం కాలనీలోని సీసీ కెమేరాలలో నమోదైన దృశ్యాలను పరిశీలించారు. కాలనీ చుట్టూ సోలార్ ఫెన్సింగ్‌ను పటిష్ఠంగా ఏర్పాటు చేసుకోవాలని, కాలనీలో నిఘాను పెంచుకోవాలని వారికి ఏసీపీ సూచించారు. ఈసందర్భంగా క్లూస్ టీం వేలిముద్రలను సేకరించింది. ఖమ్మం రెండో పట్టణ సీఐ రాజిరెడ్డి, ఖానాపురం హవేలి ఎస్సై మొగిలి సంఘటనను పరిశీలించారు. రాధాకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై మొగిలి తెలిపారు.

పెరిగిన చోరీలు: ఖానాపురం హవేలి పోలీసుస్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో చోరీల సంఖ్య భారీగా పెరిగింది. హవేలి పోలీసు స్టేషన్ పరిధిలో నగర విలీన 9 పంచాయతీలకు చెందిన ప్రాంతం విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో ఇటీవల ఇళ్లల్లో చోరీలు, చైన్ స్నాచింగ్, ఇతర నేరాల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడమే ఇందుకు కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రివేళ పహారా సైతం సక్రమంగా నిర్వహించడం లేదని తెలుస్తోంది. విమర్శలను, ఆరోపణలను తప్పించుకునేందుకు పోలీసు అధికారులు ఇటీవల కాలంలో నమోదు అవుతున్న నేరాలను బహిర్గతం చేయకుండా అడ్డుకుంటున్నట్లు సమాచారం. స్టేషన్ పరిధిలోని యూపీహెచ్ కాలనీలో ఇటీవల పట్టపగలు మహిళ మెడలో గొలుసు దొంగతనం జరిగింది. అలాగే ఎస్‌బీఐటీ సమీపంలో పలు నివాసాలలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు.



బీరువా పగులగొట్టి చోరీకి పాల్పడిన దృశ్యం

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)	
బ్రాయిలర్ ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163



డోలాయమానం

2016-17 విద్యా సంవత్సరానికి ప్రారంభం కాని 'ఉపకార' నమోదు ప్రక్రియ



ఈ ఏడాది ఖరారు కాని మార్గదర్శకాలు
ఆందోళనలో అభయహస్తం లబ్ధిదారులు

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే

అభయహస్తం ఉందా లేదా? ఉంటే పింఛను ఎప్పుడు వస్తుంది...? అని గ్రామాల్లో, పట్టణాల్లోని మహిళా సమాఖ్యల్లో ఉన్న వృద్ధులు ఇదే అంశంపై ఎదురుచూస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు అభయహస్తం పథకంలో సభ్యులుగా చేరి రోజుకో రూపాయి చొప్పున ఏడాదికి రూ.365 పొదుపు చేసుకుంటారు. వారికి 60 ఏళ్లు నిండగానే ప్రతినెలా రూ.500 అభయ హస్తం పింఛను మంజూరు చేయాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదలై ఐదు నెలలు అవుతున్నా సభ్యుల సభ్యత్వాలను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లు పునరుద్ధరించలేదు. అకస్మాత్తుగా సభ్యులు మృతి చెందితే వారి కుటుంబాలకు నష్ట పరిహారం వస్తుందో రాదో అంతు చిక్కడం లేదు. దీనికితోడు స్వశక్తి సంఘాల్లోని మహిళల పిల్లల చదువులకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలను రెండేళ్లుగా అందడం లేదు. ఫలితంగా పేద, మధ్య తరగతి వారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏటా విద్యా సంవత్సరం ముగిసిన తర్వాత దరఖాస్తు చేసుకుంటే వచ్చే ఉపకార వేతనాలు మరుసటి ఏడాది చదువులు ముగిసినా అందని పరిస్థితులున్నాయి. తమ చిన్నారులకు కొద్దో గొప్పో ఊరట లభిస్తుందని ఆశిస్తున్న మహిళలకు అవి అందని ద్రాక్షగా మారాయి. రెండున్నరేళ్ల తరువాత 2014-15 సంవత్సరానికి సంబంధించిన నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. తరువాతి ఆర్థిక సంవత్సరానికి సర్కారు నుంచి ఇప్పటికీ మార్గదర్శకాలు విడుదల కాలేదు. ప్రస్తుతం 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమైనా రెండేళ్లకు సంబంధించిన ఉపకార వేతనాల మంజూరు ప్రశ్నార్థకంగా మారాయి.

ఉమ్మడి జిల్లాలో 35408 మందికి..

ఉమ్మడి జిల్లాలో అర్బన్, గ్రామీణ ప్రాంతాల వారిని కలుపుకొని 2014-15 సంవత్సరానికి సంబంధించి 35408మంది విద్యార్థులకు ఉపకార వేతనాలందాయి. అర్హులైన వారికి రూ.4.24 కోట్లు గతేడాదిలోనే జమయ్యాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఎక్కడా 2015-16కు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభం కాలేదు. మార్గదర్శకాలు విడుదల కాకుండా దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం సాధ్యపడదని కార్యాలయాలకు వెళ్తున్న సభ్యులకు అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో కార్యాలయాల చుట్టూ తిరగలేక నానా అవస్థలను ఎదుర్కొంటున్నారు. 2015-16లో 9వ తరగతిలో ఉన్నవారు ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉండగా, పదో తరగతిలో ఉన్నవారు ఇంటర్ పూర్తి చేశారు. అప్పట్లో ఇంటర్‌లో ఉన్న వారు డిగ్రీ కోర్సుల్లో చేరారు. అయినప్పటికి ఇంకా నమోదు దశ కూడా ప్రారంభం కాకపోవడం గమనార్హం.

ఉపకారం అందేదిలా...

స్వశక్తి సంఘాల మహిళల కోసం గత ప్రభుత్వం 2009లో ప్రత్యేకంగా అభయహస్తం పథకాన్ని ప్రారంభించింది. ఇందులో సభ్యులైన మహిళలకు 60 ఏళ్ల తర్వాత పింఛనుతో పాటు పిల్లల చదువులకు ఉపకార వేతనాలను వస్తాయి. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, తత్సమాన ఐటీఐ కోర్సుల్లో చేరిన వారందరికీ ఏటా రూ.1200ల చొప్పున అందజేస్తారు. ఈ పథకం కింద ఆమ్‌ఆద్మీ బీమా యోజన, అభయహస్తం, ఎస్సీ, ఎస్టీ జనశ్రీ బీమా పథకాల్లో ఉన్న మహిళల పిల్లలకు ఉపకార వేతనాలు అందించాల్సి ఉంది.

అంతా మాయేనా...?

2016-17 సంవత్సరానికి సంబంధించి ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదు. ఈ పథకం రద్దు అయ్యిందని అనుకునేందుకు వీలు లేదు. ఎందుకంటే దీనికి సంబంధించిన మహిళలకు అభయహస్తం పింఛన్లు వస్తున్నాయి. వీటితో పాటు ప్రమాద బీమా పరిహారం కూడా అందుతోంది. సహజ మరణమైతే రూ.30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75 వేల చొప్పున బాధిత కుటుంబాలకు పరిహారం అందుతోంది. అయితే ఉపకార వేతనాలకు మాత్రం ప్రతిబంధకాలు తొలగడం లేదు. సగటున ఒక్కో మండలం, మున్సిపాలిటీల పరిధిలో వెయ్యి మందికి ఉపకార వేతనాలు అందాల్సి ఉంది. అంటే ఏటా సుమారు రూ.4కోట్ల వరకు అందించాల్సి ఉంది.

రెండు జిల్లాల్లో అభయహస్తం పింఛన్లు పొందుతున్న సభ్యుల వివరాలిలా ఉన్నాయి..

సభ్యులు	భద్రాద్రి	ఖమ్మం
ఎస్సీ	12872	37152
ఎస్టీ	35428	27087
బీసీ	24251	53820
ఓసీ	3942	14295
మైనార్టీ	950	2439
ఇతరులు	888	3362
మొత్తం	78331	133155

సీతారాముల వారికి కల్యాణ వైభవం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం తిరుమంజనం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయం తలుపులు తెరిచిన తర్వాత ప్రధాన ఆలయంలో కొలువైన కోదండ రామున్ని కీర్తిస్తు అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం పలికి ఆరాధన జరిపారు. స్వామివారి నామాలను పఠిస్తు అర్చన చేశారు. భద్రాచలం మహా పుణ్యక్షేత్రమని సాగిన ప్రవచనాలు భక్తిసాగరంలో ముంచెత్తాయి. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం పలికి కంకణాలను ధరింపజేశారు. కన్యాదానం నిర్వహించి మంత్రోచ్ఛారణలు మిన్నంటుతుండగా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. నిత్య కల్యాణ క్రతువు గురించి వివరిస్తు సీతమ్మకు పవిత్రమైన యోక్త్రాన్ని ధరింపజేశారు. జయజయ నీరాజనాలు పలుకుతుండగా రాములవారికి యజ్ఞోపవీత ధారణ ఘనంగా జరిగింది. సమస్త మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా భక్తులంతా ఎదురు చూస్తున్న తరుణంలో మాంగళ్యధారణ జరిగింది. తలంబ్రాల వేడుక తన్మయత్వంలో నింపింది. దర్బారు సేవ మంత్రముగ్ధులను చేసింది. రేపు స్వామివారు బంగారు కవచాలంకృతంలో దర్శనమిస్తారని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రసాదాల తయారీకి ప్రణాళిక రూపొందించారు.

'ఉపాధ్యాయ బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలి'

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి సర్వీసు రూల్స్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఉపాధ్యాయ బదిలీలు, ఉద్యోగోన్నతులను చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపెయిన్‌లో మేదరబస్తీ, కూలీలైన్, రామవరం ప్రాంతాల్లోని ప్రభుత్వోన్నత పాఠశాలల్లో సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి ముత్తయ్య మాట్లాడుతూ జోనల్ విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాలలనే గురుకులాలుగా మార్చి, స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. భాషాపండితులు, పీఈటీలకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, జీపీఎఫ్ చెల్లింపులపై ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.చందర్, ఎం.కృష్ణ, నాగేశ్వరరావు, నాగార్జున, రవి పాల్గొన్నారు.

సెప్టెంబరు 1న పింఛను విద్రోహ దినంగా పాటించాలి

చర్ల, న్యూస్‌టుడే: సెప్టెంబరు 1న పింఛను విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు జపాన్‌రావు, బండెబోయిన మరళీ మోహన్, బి.జయబాబులు బుధవారం ఇక్కడ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగికి పింఛను భిక్ష కాదు అది వారి హక్కు అని సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛను విధానాన్ని రద్దు చేశాయని పేర్కొన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కొత్తగూడెంలో జరగనున్న ఆందోళనకు ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. గోడప్రతులను ఆవిష్కరించారు. నాయకులు గణేశ్, యాదగిరి, బాలకృష్ణ, నాగేశ్వరరావు, బాను, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదాల ధరలు పెంచొద్దు

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రం రామాలయంలో లడ్డూ ప్రసాదాల ధరలు పెంచడంపై తెలంగాణ పర్యావరణ పరిరక్షణ సమితి అభ్యంతరం వ్యక్తం చేసింది. బుధవారం ఆ సంఘం అధ్వర్యంలో స్థానిక శ్రీసీతారాచంద్రస్వామి దేవస్థానం అధికారికి వినతిపత్రం అందజేశారు. ప్రవీణ్, సాయిరామ్, సాయి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (కిలో రూ.ల్లో)

భద్రాచలం: ఉల్లిపాయలు 15, టమాట 60, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 80, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 80, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమదుంపలు 40, ఆనప 15, కాకర 40.



భద్రాచలం
ఏషియన్ ఉదయభాస్కర్
ఫిదా
విజయభాస్కర్
నేనే రాజు నేనే మంత్రి
గోపాలకృష్ణ
జయ జానకి నాయక

సాగు చెయ్యాలా.. వద్దా!

మిరప పంటపై ఊగిసలాటలో రైతన్నలు
మన్యంలో తగ్గనున్న సాగు విస్తీర్ణం

చర్ల, న్యూస్‌టుడే

గత ఏడాది మిరప సాగులో కోలుకోలేని దెబ్బతిన్న రైతులు ఈ ఏడాది ఆ పంట సాగులో సంశయంలో పడ్డారు. ఎంత లేదన్నా ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడులు పెట్టాల్సిన మిరప సాగులో మన్యం రైతులు ఆధునిక పద్ధతిలో సాగు చేస్తూ దిగుబడుల్లో రారాజులా రాణిస్తున్నప్పటికీ గత ఏడాది పతనావస్థకు చేరిన మద్దతు ధరతో ఈ ఏడాది డీలా పడ్డట్లు కనిపిస్తోంది. ఉభయ జిల్లాల పరిధిలో దాదాపుగా 1.30 లక్షల ఎకరాల్లో మిరప సాగు తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. భద్రాచలం డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఈసారి మిరప సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయని రైతుల మాట్లల్లో తెలుస్తోంది. డిమాండ్ ఉన్న విత్తనాల ధర గత ఏడాది రూ.85 వేల వరకు ఉండగా ఈ ఏడాది రూ.40 వేల వరకు పడిపోయింది. అయినా మిరప సాగుపై రైతులు ఆందోళనగానే ఉన్నారు. చర్ల, దుమ్ముగూడెం మండలాలతో పాటు ప్రస్తుత భూపాలపల్లి జిల్లా పరిధిలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లోని మిరపకు మంచి గిరాకీ ఉంటుంది. ఈ ప్రాంతాల్లో పండిన మిరపకాయలు విదేశాలకు సైతం తరలుతున్నాయి. ఆయా మండలాల్లో దాదాపుగా 25 వేల ఎకరాల్లో మిరప సాగు అవుతోంది.



మిరప నారుమడిలో కలుపు తీస్తున్న కూలీలు

ప్రస్తుతం ఆ విస్తీర్ణం చాలా వరకు తగ్గే అవకాశం ఉంది. దుమ్ముగూడెం మండలంలో ఇప్పటికే మిరప బదులు ఎక్కువ ఎకరాల్లో పత్తిసాగుకు రైతులు సన్నద్ధులయ్యారు. చర్ల మండలంలో మాత్రం కాసింత మిరప సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలు ఉన్నాయి. మిరప నార్లు పోసిన రైతులు సైతం అక్టోబరు మాసంలో మిరపకు మార్కెట్లో ఉన్న ధరలను బట్టి సాగుకు ఉపక్రమించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే చాలా వరకు నార్లు పోశారు. గత ఏడాది వేసిన దెబ్బకు ప్రధానంగా పెట్టుబడులు పెట్టలేని పరిస్థితి సైతం రైతులను వెంటాడుతోంది. మండలంలో లంక భూముల్లో మాత్రం తప్పని పరిస్థితుల్లో మిరప సాగు చేసేందుకు రైతులు సన్నద్ధంగా ఉన్నారు. మరికొన్ని చోట్ల మిరప బదులు మొక్కజొన్న సాగు చేసేందుకు రైతులు సమాయత్తమయ్యారు. మొత్తం మీద మార్కెట్లో మిరప ధర మరింతగా పెరిగితే ఆ సాగుకు మన్యంలో అడుగులు పడతాయి. ప్రస్తుతం క్వింటా ధర రూ.8 వేల వరకు పలుకుతోంది. రానున్న కాలంలో ధర పెరిగితే మరింత విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

మిరప నార్లు అయితే పోశాం



బండారు రామకృష్ణ

మిరప నార్లు మాత్రం చాలా వరకు పోశాం. గత ఏడాది దెబ్బకు ఈసారి మిరప సాగు విస్తీర్ణం బాగానే తగ్గే అవకాశం ఉంది. ఏతల వరకు చెప్పలేం. మార్కెట్లో మరింతగా ధర పెరిగితే మాత్రం మిరప సాగు యథావిధిగా ఉండే అవకాశాలు ఉన్నాయి. లంక భూములు మినహా మిగిలిన చోట్ల మొక్కజొన్న సాగుకు అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈసారి మిరప విస్తీర్ణం తగ్గుతుంది:



జవ్వాది రవి కుమార్

గత ఏడాది మిరప దిగుబడులు ఉన్నా ధర పతనం అవడంతో పెట్టుబడులు లేని పరిస్థితి చాలా వరకు ఉంది. తప్పని పరిస్థితుల్లో మిరప నార్లు పోశాం. ప్రభుత్వం మిరపకు నిర్ణీత ధరను ప్రకటిస్తే బాగుంటుంది. ఈ ప్రాంతంలో నాణ్యమైన మిరప సాగు అవుతుంది. అయినా గత ఏడాది వచ్చిన నష్టాలను పరిగణలోకి తీసుకొని మిరప సాగు చేయాలా వద్దా? అనే మీమాంసలో పడిన పరిస్థితి ఉంది.

మార్కెట్లో ధరను బట్టే సాగు



మేడిచర్ల రాంమోహన్

మార్కెట్లో రానున్న రోజుల్లో ఉండే ధరను బట్టి మిరప సాగు పరిస్థితి ఉంటుంది. ఇప్పటి వరకైతే మిరప నార్లు పోశాం. లంక భూముల్లో కచ్చితంగా మిరప సాగు ఉంటుంది. గతంలో మిరప సాగు చేసిన రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు ఉపక్రమించాల్సి వస్తోంది.

తెరాస ప్రభుత్వం పతనం తప్పదు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: లక్ష్మీనగరం సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏఐవైఎఫ్ మండల మహాసభ జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బల్లా సాయికుమార్ మాట్లాడుతూ. . ఎన్నికల హామీలను విస్మరించి కేసీఆర్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాబోయే రోజుల్లో పతనం తప్పదని ఆరోపించారు. లక్ష ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పుడు అలాంటి ఊసే ఎత్తడం లేదని, తెలంగాణ ప్రభుత్వంలో యువతకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక భవిష్యత్తు నాశనం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ట్రైకార్ రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా బోల్లోజు వేణు, మండలశాఖ అధ్యక్షుడు మట్టా నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి తాటిపూడి రమేశ్, మరో 13 మంది కార్యవర్గ సభ్యులను, 21 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. నాయకులు రామిరెడ్డి, గౌరయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్

హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని వినతి

వాజేడు, న్యూస్‌టుడే: ఏడ్జర్లపల్లి గ్రామ పంచాయతీలోని పూసూరు, బొమ్మనపల్లి గ్రామాలలో ఇసుక క్వారీల ఏర్పాటును నిలుపుదల చేయాలని హైకోర్టు ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలంటూ బొమ్మనపల్లి శ్రీసారలమ్మ ట్రైబల్ ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం అధ్యక్షుడు వాసం ఆదినారాయణ తహసీల్దారు రమాదేవికి వినతి పత్రాన్ని, న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను అందించారు. ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టానికి వ్యతిరేకంగా, కోరం లేకుండా నిర్వహించిన గ్రామసభలను నిర్వహించారని, వాటిని రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామసభల నిర్వహణ తీరుపై హైకోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా జారీ చేసిన న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ధ్వంసమైన రహదారులకు మరమ్మతులు చేయాలి

వెంకటాపురం, న్యూస్‌టుడే: ఇసుక లారీలను తిప్పడంతో ధ్వంసమైన రహదారులను బాగు చేయాలని మరికాల పంచాయతీ పరిధికి చెందిన పలు గ్రామాల ప్రజలు డిమాండు చేశారు. మరికాల ఇసుక రీచ్ నుంచి దానవాయిపేట, పాతమరికాల మార్గాలతో పాటు లక్ష్మీనగరం ర.భ రహదారులపై లారీల్లో ఇసుకను తరలిస్తుండటంతో ఆయా మార్గాలు పాడైపోయాయంటూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ మద్దతుతో ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేసి తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. రోడ్లను ఛిద్రం చేస్తున్నారని, పంచాయతీ పరిధిలో వసూలు చేసిన నిధుల లెక్కలు తేల్చాలంటూ నిరసనలు వ్యక్తం చేస్తుంటే కొందరు బుదరచల్లి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. జులై 26న లారీల వద్ద వసూలు చేసిన సొమ్ములకు సంబంధించిన పత్రాలతో సహ ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తే నేటికీ క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేయలేదని తహసీల్దారు పి.భిక్షంకు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి తామే స్వయంగా ఆందోళనలు చేస్తుంటే ఓ రాజకీయ పార్టీ రెచ్చగొడుతోందంటూ ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. రహదారులపై పెద్ద పెద్ద గుంతల పడటంతో వ్యవసాయ పనులకు వెళ్లే ట్రాక్టర్లు, కూలీలు, వాహనాలకు ఆటంకంగా మారిందని పేర్కొన్నారు. ఇక్కడి వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని అధికారులకు విన్నవించారు. మరికాల పంచాయతీ ఉప సర్పంచి జి.హేమలత, వార్డు సభ్యులు బట్టా రామకృష్ణ, నిర్మల, రాధ, కాంగ్రెసు నాయకులు చిడెం మోహన్‌రావు, సయ్యద్ హమీద్, చిడెం సాంబశివరావు, ఆయా గ్రామాల ప్రజలు రామెళ్ల రమేశ్, నర్సింహారావు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న వాడగూడెం, బెస్తగూడెం వాసులు, కాంగ్రెసు నాయకులు

అంగన్‌వాడీ కేంద్రం శిథిలమై అవస్థలు

లంబాడికాలనీ, గొల్లబజార్ (భద్రాచలం పట్టణం), న్యూస్‌టుడే

మా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలమైంది. వానొస్తే కురుస్తూ పైనుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి. దీంతో పక్కనే ఉన్న అద్దె ఇంట్లో అంగన్‌వాడీ కేంద్రాన్ని నడుపుతున్నారు. అద్దె భవనం విద్యార్థులకు అంత అనుకూలంగా లేదు. దయచేసి నూతన భవనాన్ని నిరించాలని కోరుతున్నాం.

పంపిన వారు: కాలనీవాసులు, లంబాడీకాలనీ



వివరణ: మేము ఈ కార్యాలయాన్ని సందర్శించాం. ఈ భవనం శిథిలమైంది నూతన భవనం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడుతాం.
– ఎంపీడీవో రమాదేవి భద్రాచలం

మురుగు కాలువల్లో పూడికలు తీయించరు

మా కాలనీలో చాలాకాలం నుంచి మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. చాలాకాలం నుంచి కాలువలలో మురుగు నీరు ఎక్కడిది అక్కడే నిలిచి మేము చాలా అవస్థలు పడుతున్నాము. దయచేసి కాలువల్లో పూడికలు తీయించాలని కోరుతున్నాం. – పంపిన వారు: **పుల్లారావు, గొల్లబజార్**



వివరణ: మేము అన్ని కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాం. ఐటీడీఏ రోడ్డులో ఎంతోకాలంగా పూడిక తీయని ప్రధాన కాలువలో పెద్ద ఎత్తున పూడిక పనులు చేపట్టాం. పట్టణంలో ఎక్కడా చెత్తా చెదారం మురుగు నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాం. త్వరలోనే మీ సమస్యను పరిష్కరించేలా ప్రయత్నిస్తాం.
– భూక్యా శ్వేత, సర్పంచి

భద్రాచలం

జాతీయ క్రీడలకు ఎంపికైన గిరిజన విద్యార్థులకు చేయూత

చర్ల, న్యూస్‌టుడే: ఖోఖో జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన చర్లకు చెందిన గిరిజన విద్యార్థులకు ఏటీఎఫ్ చేయూతగా నిలిచింది. గణేశ్‌నగర్లో బుధవారం జరిగిన సమావేశంలో ఆదివాసీ విద్యార్థులకు రూ.4 వేల సాయాన్ని బెంగళూరు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఏటీఎఫ్ అందజేసింది. మండల శాఖ అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశరథం, జయబాబు, పూర్ణచంద్రరావు, ఎస్.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా కస్తూర్బా పాఠశాల పరిసరాలు

ఆటలకు ఆటంకంగా మారిన డ్రైనేజీ కాలువ
క్రీడా మైదానంలో విద్యుత్తు నియంత్రిక

వాజేడు, న్యూస్‌టుడే

బడి మానేసిన బాలికల కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం పరిసరాలు విద్యార్థులపాలిట ప్రమాదకరంగా మారాయి. పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు వీలు లేకుండా తీసిన డ్రైనేజీ కాలువ ఇబ్బందికరంగా మారింది. మండల కేంద్రంలో రూ.1.25 కోట్లతో కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని నిర్మించిన ప్రభుత్వం పరిసరాలలోని మైదానంలో ఆటలాడుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిసరాలల్లోని వర్షపు నీరు వెళ్లేందుకంటూ తీసిన డ్రైనేజీ కాలువను పూడ్చకుండానే వదిలివేయడంతో విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పాఠశాల క్రీడా మైదానంలోనే ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారినా దాన్ని తొలగించేందుకు ప్రయత్నించడం లేదు. పాఠశాలలోని కంప్యూటర్లన్నీ మరమ్మతులకు గురి కావడంతో విద్యార్థులకు సాంకేతిక విద్య మిథ్యగా మారింది. విద్యార్థులకు విద్య, మెనూ అందించేందుకు ప్రాధాన్యం ఇస్తూనే క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వసతులను కల్పించలేకపోతున్నారు. పాఠశాలలోని 116 మంది విద్యార్థులు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా మైదానమున్నా డ్రైనేజీ కాలువ, విద్యుత్తు నియంత్రికతో ఆడుకునేందుకు స్థలం కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.

ఆటలకు ఆటంకంగా నిలువెత్తు లోతులో డ్రైనేజీ కాలువ: ఆటపాటలతో విద్యపై మమకారం పెంచేందుకు ఏర్పాటు చేసిన విద్యాలయంలో ప్రభుత్వం సౌకర్యాలను ఏర్పాటు చేసినా విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు పరిసరాలు ఇబ్బందికరంగా మారాయి. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 116 మంది విద్య అభ్యసిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాలికలకు ఆటపాటలను నేర్పిస్తూ విద్యా బోధన సాగిస్తున్నారు. పాఠశాల పరిసరాలలో డ్రైనేజీ ఏర్పాటు కోసం తీసిన కాలువను పూడ్చకుండానే గుత్తేదారు ఉడాయించినా దాన్ని పూడ్చేందుకు అధికారులు ప్రయత్నించడం లేదు. విద్యార్థులు ఆటలాడుకునే సమయంలో గోతిలో పడిపోతారేమోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నా అధికారులలో చలనం లేకపోతోంది. పాఠశాలను సందర్శించిన అధికారులు గొయ్యిని పరిశీలించినా పూడ్చివేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.



కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎదురుగా తవ్విన నిలువెత్తు కాలువ

క్రీడా మైదానంలో ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక: విద్యుత్తు నియంత్రికలను సాధారణంగా ప్రజల సంచారానికి దూరంగా ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేస్తారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులు తిరుగాడే పాఠశాల పరిసరాలలో ఏర్పాటు చేయడం విద్యుత్తు శాఖాధికారులకే చెల్లింది. కస్తూర్బా పాఠశాలలోని విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారిందనీ, పాఠశాల వెలుపలకు తరలించాలని పాఠశాల సిబ్బంది సూచిస్తున్నా స్పందించడంలేదు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలోని విద్యుత్తు నియంత్రికను తొలగించి పాఠశాల వెలుపల ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా స్పందించడం లేదు.

కంప్యూటర్ల మరమ్మతులతో విద్యార్థులకు దూరమైన సాంకేతిక విద్య: ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ విద్య అందరికీ అవసరం. అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం పాఠశాల స్థాయినుంచే కంప్యూటర్ విజ్ఞానాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన పరికరాలు మరమ్మతులతో మూలన పడిఉన్నా అధికారులకు పట్టింపులేకపోతోంది. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుకునే విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమైంది. పాఠశాలలోని కంప్యూటర్లు మరమ్మతులకు గురి కావడంతో వాటిని వినియోగించేందుకు అవకాశం లేకపోయింది. కంప్యూటర్లకు సంబంధించిన మదర్ బోర్డు మరమ్మతులకు గురయినా పట్టించుకోవడం లేదు. కంప్యూటర్లన్నీ మూలనపడి ఉన్నా వాటిని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నించడంలేదు.

వారంలో కంప్యూటర్లకు మరమ్మతులు:
సుజాత, ప్రత్యేకాధికారి, కేజీబీవీ

పాఠశాలలోని కంప్యూటర్లు మరమ్మతులకు గురయిన విషయం వాస్తవమే. కంప్యూటర్లకు సంబంధించిన మదర్ బోర్డు మరమ్మతులకు గురైంది. మరమ్మతులు చేయించేందుకు ప్రయత్నిస్తున్నాము.

ఉన్నతాధికారుల సూచనలతో తరలిస్తాం:
మోహన్‌రెడ్డి, ఏఈ, ట్రాన్స్‌కో

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గుత్తేదారు సూచించిన ప్రదేశంలోనే విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేశాము. విద్యుత్తు నియంత్రిక పాఠశాల ప్రహరీ వెలుపల ఉండేలా ఏర్పాటు చేశాము. విద్యుత్తు నియంత్రికను లోపల ఉండేలా గుత్తేదారు ప్రహరీని నిర్మించడంతో సమస్య ఏర్పడింది. సమస్యను ఉన్నతాధికారులకు వివరించాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు మారుస్తాం.

పీహెచ్‌సీల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లో కొన్ని ఆరోగ్య ఉప కేంద్రాలను వివిధ పీహెచ్‌సీల్లో సర్దుబాటు చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వీటికి సంబంధించిన వివరాలను ప్రోగ్రాం అధికారి, పర్ణశాల పీహెచ్‌సీ వైద్యుడు నరేష్‌కుమార్, వైద్యాధికారులు రవీందర్, రవితేజ బుధవారం ములకపాడు పీహెచ్‌సీలో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మండలంలో మంగవాయిబాడవ ఆరోగ్య ఉపకేంద్రాన్ని పర్ణశాల పీహెచ్‌సీకి, మారాయిగూడెం, లచ్చిగూడెం ఆరోగ్య ఉప కేంద్రాలను దుమ్ముగూడెం పీహెచ్‌సీలో కలిపారు. భద్రాచలం మండలంలో ఉన్న భూపతిరావుకాలనీ, మారుతీనగర్, రాజీవ్‌నగర్‌కాలనీ, కంబాలపాడు, కల్యాణ మండపం, ఏఎస్ఆర్ కాలనీ, జగదీష్‌కాలనీ, యుఎఫ్‌డబ్ల్యుసీ భద్రాచలం ఆరోగ్య ఉప కేంద్రాలను నర్సాపురం పీహెచ్‌సీలో కలిపినట్లు తెలిపారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న బాధితులు

కారుణ్య ఉద్యోగాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: తమ కుంటుంబ భారాన్ని మోసి, తమను పోషించే వారిని కోల్పోయి దిక్కులేని వారిగా మిగిలామని తమకు జీసీసీలో కారుణ్య నియామాకాల ఉద్యోగాలు ఇప్పించాలని భద్రాచలంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్యకు బుధవారం పలువురు బాధితులు వినతి పత్రం అందించారు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమను పట్టించుకునే వారులేరని వారు అన్నారు. భద్రాచలానికి చెందిన బెతపూరి రాజేశ్వరి, దమ్మపేటకు చెందిన గుంటక విజయ, ముల్కలపల్లికి చెందిన దుగ్గి సంపత్, పాల్వంచకు చెందిన కుంజా సత్యం తదితరులు ఎమ్మెల్యేని కలిశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సున్నం రాజయ్య హైదరాబాద్‌లో జీసీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని తెలిపారు. వెంకటరెడ్డి, బీబీజీ తిలక్ ఉన్నారు.

మంచి కార్యక్రమాలతో ముందుకుసాగండి: ఏఎస్పీ

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: వినాయక చవితి పూజలకు మట్టి వినాయకుడి ప్రతిమలు అందరికి అందించడం మంచి కార్యక్రమమని, ఇలాగే మంచి కార్యక్రమాలతో ముందుకు సాగాలని భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ అన్నారు. ఇటువంటి కార్యక్రమాలపై ప్రజల్లో ఎక్కువగా అవగాహన కల్పించాలని, మట్టి ప్రతిమలను ఎక్కువ మందికి అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. బుధవారం భద్రాచలంలో బస్టాండు ఎదుట రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఏఎస్పీ సునీల్‌దత్ విద్యార్థులకు, పలువురు మహిళలకు అందించారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. పర్యావరణం కలుషితమైందని దీని నియంత్రణ కోసం మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం స్వచ్ఛంద సంస్థలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, గాదె మాధవరెడ్డి, జీఎస్ శంకర్‌రావు, హరితమిత్ర భూపతిరావు, రేవతి, వెంకటరెడ్డి, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలు అందిస్తున్న ఏఎస్పీ సునీల్‌దత్

క్రీడల్లో రాణింపుతో ఉన్నతి

అట్టహాసంగా పైకా క్రీడలు ప్రారంభం

వెంకటాపురం, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణింపు ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తహసీల్దారు పి.భిక్షం, సర్పంచి జజ్జరి నారాయణమ్మ పేర్కొన్నారు. మండలస్థాయి పైకా క్రీడలు స్థానిక చిరుతపల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జాతీయ, క్రీడల జెండాలను ఎగురవేసి అధికారులు, ప్రజాప్రతినిధులు క్రీడలకు శ్రీకారం చుట్టారు. బాలురు, బాలికల విభాగాల్లో అండర్-14, 17 స్థాయిలో నిర్వహించిన పోటీలకు మండలంలోని లక్ష్మీనగరం, చిరుతపల్లి-1, చిరుతపల్లి-2 ఆశ్రమ పాఠశాలలు, వెంకటాపురం, ఆలుబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, బెస్తగూడెం, ఎదిర ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో నైపుణ్యతను చాటేందుకు వచ్చారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను జరిపారు. పలువురు విద్యార్థులు పోటీల్లో రాణించారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను త్వరలో ఏటూరునాగారంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంఈవో వీరభద్రవరావు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, పీడీ హరికృష్ణ, వసంతరావు, పీఈటీలు అశోక్, రాజ్యలక్ష్మి, రవి, ఉపాధ్యాయులు బాబూరావు పాల్గొన్నారు.



పైకా క్రీడలను ప్రారంభిస్తున్న తహసీల్దారు, సర్పంచి, ఎంఈవోలు

మూడోరోజుకు చేరిన జీఎస్పీ రిలే నిరాహార దీక్షలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: 1996 స్వయం పాలన చట్టం వెలుగులో కొనసాగుతున్న ఎస్ఎంహెచ్‌లను జీవో 54తో ఎలా రద్దు చేస్తారని జీనియర్ ఆదివాసీ నేత ముర్రం వీరభద్రం ప్రశ్నించారు. పట్టణంలోని ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న జీఎస్పీ రిలే నిరాహార దీక్షల్లో బుధవారం పాల్గొన్న ఆయన జీవో 54 రద్దు చేయాలని అన్నారు. స్వయం పాలన విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం గిరిజన సంక్షేమ శాఖపై ఉందని అన్నారు. జీవో 54ను ఐటీడీఏ అధికారులు అమలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జీవో రద్దు చేసేవరకు దీక్షలు ఆపేది లేదని తెలిపారు. 3వ రోజు దీక్షలలో మనూష, సంధ్య, భవాని, నవీన్, రాజ్‌కుమార్, సత్యనారాయణ, భద్రం, వెంకన్నబాబు, రాజేశ్‌లు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణలో పచ్చ సైన్యం

వాజేడు, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో విద్యార్థులు పచ్చ సైన్యంగా మారాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 8, 9 తరగతుల విద్యార్థులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో, ఇంటి పరిసరాలలో, గ్రామ కూడళ్లలో నాటిన మొక్కలను సంరక్షించడంలో పచ్చసైన్యం భాగస్వాములుగా మారాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీవో కోటేశ్వర్రావు, ఎంఈవో వెంకటేశ్వర్రావు, ఎంసీవో సుధాకర్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పచ్చసైన్యం బాధ్యతలను వివరిస్తున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

పాఠశాల విద్య నోడల్ అధికారిగా మాధవరావు

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాల విద్య నోడల్ అధికారిగా చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. మాధవరావు నియమితులయ్యారు. 2012-15 సమయంలో భద్రాచలం మండల విద్యాశాఖాధికారిగా వ్యవహరించారు. 2005 ప్రధానోపాధ్యాయుల బ్యాచ్‌కు ఈయన నోడల్ అధికారిగా నియమితులు కావడంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు జాబ్‌మేళా

ఖమ్మం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీహవిష ఆసుపత్రిలో డీఆర్‌డీఏ, ఈజీఎంఎంల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో మురళీధర్‌రావు తెలిపారు. స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, లాప్రోస్కోపిక్ టెక్నీషియన్ పోస్టులకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు ఉదయం పదిన్నర గంటలకు ఆసుపత్రిలో నిర్వహించే ముఖాముఖీకి అన్నిరకాల ధ్రువీకరణపత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 80999 90665 నెంబర్‌ను సంప్రదించాలని డీఆర్‌డీవో సూచించారు.

పాల్వంచలో భారీ వర్షం

పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: పాల్వంచ పురపాలకం పరిధిలో బుధవారం సాయంత్రం మూడున్నర గంటల కుండపోతగా వర్షం కురిసింది. రెండు గంటలసేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. పట్టణంలోని కాల్వలు పొంగి రోడ్లపై చెత్త, వ్యర్థాలు చేరాయి. రాజీవ్‌నగర్, కేసీఆర్‌నగర్, సుందరయ్యనగర్ ఏరియాల్లో వీధులన్నీ వర్షపు నీటితో నిండాయి. రాజీవ్‌నగర్‌లోని ఇళ్ల చుట్టూ వర్షపు నీరు నిలిచింది. నవభారత్ ప్రధాన కూడలికి సమీపంలో మీసేవా కేంద్ర వద్ద ఉన్న వృక్షం వేళ్లతో సహా జాతీయ రహదారికి అడ్డంగా పడిపోయింది. దీంతో కొత్తగూడెం, పాల్వంచ వైపు వెళ్లే వాహనాలు రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. దీనికితోడు పాఠశాలలు, కళాశాలలు, కర్మగారాలు విడిచిపెట్టే సమయం కావడంతో బస్సులు, ఆటోలు, లారీలు, కార్లు, ద్విచక్రవాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. కొంతమంది ప్రయాణికులు చేసేదేమీ లేక నడుచుకుంటూ ముందుకెళ్లి ఆటోలను ఆశ్రయించారు. ట్రాఫిక్ విషయాన్ని స్థానికులు నవభారత్ కర్మాగారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు రెండు జేసీబీల సాయంతో రహదారికి అడ్డంగా ఉన్న వృక్షాన్ని తొలగించారు. దాదాపుగా రెండు గంటల తరువాత ట్రాఫిక్ పునరుద్ధరణకు నోచుకుంది. అంతకుముందు స్థానికంగా ఉన్న నవభారత్‌కు చెందిన యూత్ సభ్యులు స్థానిక సీఎస్ఐ చర్చి రోడ్డు, అన్నపూర్ణ మెస్ పక్కగా వీధిలో నుంచి ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నాలు చేశారు.



భారీ వృక్షాన్ని తొలగిస్తున్న జేసీబీలు



రాజీవ్‌నగర్‌లో ఇంటి చుట్టూ చేరిన వర్షం నీరు

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రామెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 45120.

EDUCATION

SPOKEN ENGLISH

థియేటర్ ఆర్ట్ టెక్నిక్స్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించబడును. మేధ లాంగ్వేజ్ థియేటర్‌లో కొత్త బ్యాచ్ ప్రారంభించబడనుంది. NTR సర్కిల్ దగ్గర, బైపాస్ రోడ్, ఖమ్మం. Cell:9618298908,08742-298989

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

MARRIAGE SERVICES

Kalyana/Z మ్యారేజ్ బ్యూరో, ఈవెంట్ మేనేజర్. అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు కుదుర్చబడును. అన్ని పార్టీలకు, ఫంక్షన్‌లకు ఈవెంట్ ఆర్గనైజ్ చేయబడును. ఖమ్మం, సెల్: 9966212571

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

HOUSE FOR SALE

కొత్తగూడెం శ్రీనగర్ 5వ లైన్‌లో పిల్లర్స్‌తో RCC 4 రూమ్స్ 200 గజాలు, EAST ఫేస్ రీసెంట్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సెల్: 9705860346,8187030346

PLOT FOR SALE

గోల్డెన్ ఆఫర్ స్కీమ్:18000-/ రూపాయలకు, 100 చదరపు గజముల ప్లాటు పొందే అవకాశం. రూపాయలు 5 లక్షల 10వేల రూపాయలకు ఇండిపెండెంట్ హౌజెస్ (షరతులు వర్తిస్తాయి) నేరుగా సంప్రదించండి MD.అజహరుద్దిన్, మాజ్ కన్‌స్ట్రక్షన్స్, ఇండో- ఇంగ్లీష్ హైస్కూల్, ఖిల్లాగేట్ దగ్గర, ఖమ్మం. Cell:9440160486

JOBS

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

కెనడా, సింగపూర్ దేశాలలో ఉద్యోగాలు చేయుటకు BE, Diploma, PG, UG పూర్తిచేసిన అభ్యర్థులు మరియు హాస్పిటాలటీ, హోటల్ మేనేజ్‌మెంట్ జాబ్స్ కొరకు ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను jobssreesai@gmail.comకు పంపగలరు. Cont: Sree Sai Vinayaka Consultency. website: www.sreesaivinayaka.com, Cell: 9703553148, ఖమ్మం.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమీషన్ పద్ధతిలో నెలకు 10-25/- వేలు సంపాదించుకునే అవకాశం కలదు. ఆసక్తిగలవారు ఇంటర్వ్యూ ఆగస్టు 24 తేది. సెల్: 9553148161,

Wanted Sales Executives to work in Spectra pipes & Fittings. Experienced candidates call : 7032977887. mail : ap@msgroup.in

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

సెక్యూరిటీ గార్డ్స్ జీతం: 11,600/-, 12 గం॥ డ్యూటీకి, కోదాడ దగ్గర సిమెంటు ఫ్యాక్టరీలో వెంటనే కావలెను. ఫ్రీ రూం, క్యాంటీన్ మీల్స్. ✆ 80995 93593, 93469 73791.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

ఖమ్మం జిల్లాలో మండలాలవారిగా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అర్హత 10th, డిగ్రీ. జీతం: 13,000. 12 గం॥ డ్యూటీ. రవితేజ మ్యాన్‌పవర్ సెక్యూరిటీ సర్వీస్. Ph: 9642671522.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

1st to 5th Science (EM), Female-1, LKG-1, (Female) Fluency English, New Victory Talent School. Guttala Bazar, Khammam. 9553997127

ఖమ్మంలోని ఆఫీసు నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్, మేనేజర్స్, అకౌంటెంట్, క్యాషియర్స్ అర్జెంటుగా కావలెను. ఖమ్మం. సెల్: 9491890516

Apple Clinic & Diagnostic Center Requires Staff, Lab Technicians, Marketing Managers & Executives Persons (PRO). Cont: 9885314388, 9063100300

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జాతీయ ఎన్‌సీసీ శిబిరంలో 16 మందికి స్థానం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌లో జరుగనున్న ఎన్‌సీసీ జాతీయ సమైక్యతా శిబిరంలో 16 మంది క్యాడెట్లకు స్థానం లభించింది. 16 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్యాడెట్లు ఉన్నారు. వీరిలో పదిమంది కొత్తగూడెం ఎస్ఆర్ఏఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన వారు ఉండగా ఆరుగురు సింగరేణి మహిళా కళాశాలకు చెందిన మహిళా క్యాడెట్లు ఉన్నారు. ఈ బృందం 12 రోజులు రాజ్‌కోట్‌లో జరిగే శిబిరంలో పాల్గొనేందుకు బుధవారం ఖమ్మం ఎన్‌సీసీ కార్యాలయం నుంచి బయలు దేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎన్‌సీసీ అధికారి సుబేదార్ మేజర్ తరుణ్‌కుమార్ మన్నా మాట్లాడుతూ జాతీయ శిబిరంలో వ్యవహరించాల్సిన తీరుతెన్నుపై అవగాహన కల్పించారు. ఇలాంటి శిబిరాలవల్ల జాతీయ సమైక్యత పెంపొందుతుందని, ఇక్కడ లభించే సర్టిఫికెట్‌కు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. అధికారి క్యాడెట్లతో ఖమ్మం రైల్వే స్టేషన్ వరకు వచ్చి వారికి వీడ్కోలు పలికారు.



ఖమ్మం రైల్వే స్టేషన్‌లో క్యాడెట్లతో అధికారి టి.కె.మన్నా

పాఠశాలకు ప్రొజెక్టర్, కంప్యూటర్ వితరణ

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని 21 పిట్ జిల్లా పరిషత్ పాఠశాలకు దాతలు బుధవారం ప్రొజెక్టర్, కంప్యూటర్‌తోపాటు మొత్తం రూ. 75,000 విలువ చేసే సామగ్రి హెచ్‌ఎం శారదకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో దాతలు ఎంపీటీసీ సభ్యుడు పి. సురేందర్, మంచాల వెంకటేశ్వర్లు, నాగరాజు మాట్లాడారు. పాఠశాలలో నిరుపేద విద్యార్థులు చదువుతున్న తీరును చూసి సౌకర్యార్థం దాతలు, ప్రముఖుల సాయంతో వీటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, శ్రీనివాస్, మనోహర్, ఖాసీం, శ్రీను పాల్గొన్నారు.



ప్రొజెక్టర్, కంప్యూటర్ వితరణ కార్యక్రమంలో దాతలు

రామాలయాన్ని దర్శించుకున్న కలెక్టర్లు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి ఆలయాన్ని సరిహద్దు జిల్లాలోని ఐఏఎస్ అధికారులు బుధవారం రాత్రి దర్శించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆ జిల్లా జేసీ మల్లికార్జునరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఆనంద్, చింతూరు ఐటీడీఏ పీవో చినబాబు, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు, ఎటపాక ఆర్డీవో ఎల్లారమ్మ, చింతామణి, వీఆర్వో రామకృష్ణ, భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి రామాలయాన్ని దర్శించుకున్నారు. వీరికి ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు ఆశీర్వచనం అందించి ఆలయ విశిష్టతను వివరించారు. ప్రధాన ఆలయంలోని సీతారాములవారితో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారిని లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు. ఏఈ నరసింహరాజు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందించారు. తూ.గో జిల్లా ఎటపాకలో జరిగిన సమీక్షకు ఆ జిల్లా యంత్రాంగం తరలి వచ్చింది. ఇరు జిల్లాల కలెక్టర్లు స్నేహితులు కావడంతో రామాలయాన్ని సంప్రదాయ వస్త్రాలతో దర్శించి పూజలు చేశారు. గతంలో ఒకసారి వీరిద్దరు భద్రాచలంలో కలుసుకుంటారని ప్రచారం సాగినప్పటికీ అప్పుడు వాయిదా పడింది. ఐదు గ్రామ పంచాయతీలు తిరిగి భద్రాచలంలో కలుస్తాయన్న వాదనలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ల మధ్య ఆ తరహా చర్చ జరిగిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.



రామాలయాన్ని దర్శించుకున్న కలెక్టర్లు రాజీవ్‌గాంధీ, కార్తికేయ మిశ్రా

స్టడీసర్కిల్లో సివిల్స్‌కు ఉచిత శిక్షణ

ఖమ్మం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని బీసీ స్టడీసర్కిల్లో సివిల్స్ ప్రాథమిక పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరక్టర్ శ్రీలత తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాకు చెందిన బీసీ అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణప్రాంతాల్లో రూ. 2లక్షలలోపు ఉన్న వారు ఈనెల 28లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాలకు 95738 59598ను సంప్రదించాలని సూచించారు.

వివాహిత ఆత్మహత్య



తాటి జ్యోతి (దాచిన చిత్రం

ములకలపల్లి, న్యూస్‌టుడే: కడుపు నొప్పి తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు, మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. పూసుగూడెం పంచాయతీ అన్నారం గ్రామానికి చెందిన తాటి జ్యోతి(18) జిన్నెలగూడెం గ్రామానికి చెందిన ఊకే చిన్నరాజుతో వివాహం అయింది. చిన్నరాజు కూలీ పని చేసి జీవనం కొనసాగిస్తున్నాడు. జ్యోతి పాల్వంచ గిరిజన వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసిస్తుంది. మంగళవారం అనారోగ్యంతో అన్నారంలోని తల్లిదండ్రుల ఇంటికి వచ్చిన జ్యోతి కడుపునొప్పి తట్టుకోలేక మంగళవారం రాత్రి పురుగుల మందు తాగింది. తల్లిదండ్రులు ఆమెను పాల్వంచ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు ఆమె పురుగు మందు తాగినట్లు తేల్చారు. పోలీసులు తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై రవిందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రసవ వేదనతో మహిళ మృతి



బొంతు శిరీష

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ప్రసవ వేదనతో ఓ మహిళ కన్ను మూసింది. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు నిర్వహించాలి, ఆసుపత్రికి నిర్ణీత సమయంలో తీసుకు రావాలని ఎంతగా సూచిస్తున్నా కొంతమంది పెడచెవిన పెట్టడంతో ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కుక్కునూరు మండలం కొండపల్లికి చెందిన బొంతు శిరీష(26) పుట్టిల్లు అశ్వారావుపేట మండలం నారాయణపురం. ప్రసవానికి నారాయణపురానికి వచ్చిన ఆమె కాన్పు సమయం దగ్గరపడ్డా ఆసుపత్రికి వెంటనే రాలేదు. తీవ్రంగా పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో అప్పటికప్పుడు 108లో బుధవారం ఉదయం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వచ్చారు. మొదటి కాన్పు సమయంలో ఆమెకు సిజేరియన్ చేశారు. రెండోకాన్పు కష్టంగా ఉన్న సమయంలో వైద్యశాలకు తీసుకు వచ్చే సరికే గతంలో వేసిన సిజేరియన్ కుట్లు పగిలి తీవ్ర రక్త స్రావం అయ్యింది. దీంతో వైద్యులు పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో భర్త శేఖర్ సత్తుపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లేలోగానే ప్రాణాలు విడిచింది. కడుపులో బిడ్డ కూడా మృతిచెందింది. కడు పేదరికమే తల్లీబిడ్డను బలిగొందని భర్త శేఖర్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.

బాలుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు జైలుశిక్ష

కొత్తగూడెం(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాన్ని నడిపి నాలుగేళ్ల బాలుడి మృతికి కారణమైన వాహన డ్రైవర్‌కు ఒక సంవత్సరం జైలుశిక్ష, రెండు వందల రూపాయల జరిమానా విధిస్తూ మూడవ అదనపు జ్యూడీషియల్ మొదటిశ్రేణి న్యాయమూర్తి సునితారాణి తీర్పునిచ్చారు. 2014 ఏప్రిల్ 18న సాయంత్రం పాల్వంచ మండలం కోడిపుంజులవాగు ప్రాంతంలో రోడ్డుకు ఎడమవైపున నడుచుకుంటూ వెళుతున్న తేజావత్ ఉదయ్‌కిరణ్(4) అనే బాలుడిని కిన్నెరసాని నుంచి పాల్వంచకు కర్రలోడుతో వెలుతున్న లారీ ఢీ కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనికి లారీ డ్రైవర్ అజాగ్రత్త, అతివేగమే కారణమని పేర్కొంటూ బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాల్వంచ గ్రామీణ పోలీసులు కేసును నమోదు చేసి, కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం న్యాయమూర్తి ప్రాసిక్యూషన్ తరపున 13మంది సాక్ష్యులను విచారించి శిక్షను ఖరారు చేశారు.

19మంది విద్యార్థినులకు అస్వస్థత

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: కలుషిత ఆహారం తిని 19మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఇంతజరిగినా 11గంటలవరకూ ప్రధానాచార్యులు పత్తాలేరు. డిఎంహెచ్‌ఓ ఆసుపత్రిని సందర్శించి అయిదుగురిని భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంభందించి వివరాలిలా ఉన్నాయి. అశ్వారావుపేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో కొంతమంది విద్యార్థినులు బుధవారం ఉదయం పాలుతాగిన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. వారికి ఎమయిందో ఎవరికీ అర్థం కాలేదు. గంట వ్యవధిలో 19 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికావటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. స్థానిక కార్తికేయ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. అక్కడి నుంచి అధికారుల ఆదేశాలతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు బి.ప్రసాదు, ప్రత్యూష వారికి స్థానిక సామాజిక ఆసుపత్రిలో చికిత్స అందజేశారు. డిఎంహెచ్‌ఓ దయానంద స్వామి ఆసుపత్రిని సందర్శించి అస్వస్థతకు గురైన 19మందిలో అయిదుగురిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాయి సౌమ్య, ఇందుప్రియతో పాటు మరో ముగ్గురిని భద్రాచలం తరలించారు. వారందకీ ఊపిరి తీసుకోవటం కష్టంగా మారటంతో వైద్యులు ఆక్సిజన్ పెట్టి చికిత్స అందించారు.



ఆసుపత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు

గురుకులం సిబ్బందిపై తాటి ఆగ్రహం

పనిచేయడం ఇష్టం లేకపోతే ఇక్కడనుంచి వెళ్లిపోవచ్చు. ఎవరూ బలవంతం పెట్టరు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యమా.. మీకు జీతాలు ఇచ్చేది ఎందుకోసం.. అంటూ విద్యార్థినుల అస్వస్థతకు కారకులైన బాలికల గురుకులం ప్రధానాచార్యురాలు కృష్ణవేణి, ఇతర సిబ్బందిపై ట్రైకార్ ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక బీసీ బాలికల గురుకులంలో 19మంది విద్యార్థులు బుధవారం అస్వస్థతకు గురి అయిన విషయం తెలుసుకున్న తాటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గురుకులానికి వెళ్లి అక్కడ కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ దివి శ్రీలలిత, ఎంపీపీ బరగడ కృష్ణారావు తదితరులున్నారు.

కలెక్టర్‌కు నివేదిక

అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రైవేటు వైద్యశాలలో అందుతున్న చికిత్సను వివరాలను తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు పరిశీలించారు. సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. అస్వస్థులుగా విద్యార్థులు ఉన్న సమయంలో ప్రధానాచార్యులు అందుబాటులో లేకపోవటంపై కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఊపిరి ఆడక అస్వస్థతకు గురైన విద్యార్థినికి ఆక్సిజన్ సాయంతో చికిత్స

దాడులతో ప్రజాఉద్యమాన్ని దెబ్బతీయలేరు: ఎన్డీ



మాట్లాడుతున్న ఎన్డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగారావు

ఖమ్మం మయూరిసెంటర్, న్యూస్‌టుడే: పోలీసులు, ప్రభుత్వం కుట్రపూరితంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎన్డీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తమ పార్టీ నాయకుల ఇళ్లే లక్ష్యంగా దాడులకు తెగబడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ఇల్లెందు మండలం ఎల్లాపురంలో గుండాల మండలంలో ఎన్డీ కార్యకర్తల ఇళ్లపై దాడులు చేశారన్నారు. తెరాస ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ దాడులను పోలీసులతో చేయిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం నాడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, దానిపై పోరాడే ఎన్డీ నాయకులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే తమ పార్టీ నాయకులు మధు, శాంతారావు, కాంపాటి ప్రసాద్‌లపై నిరంకుశ ఉపా చట్టాన్ని మోపారని అన్నారు. ఈ దాడులను తాము ఖండిస్తున్నామని, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, ఆవుల వెంకటేశ్వర్లు, జి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై వసతిగృహ వంటమనిషి లైంగికదాడి



గార్లలో నిందితుడితో సీఐ రాజయ్య, ఎస్ఐ వంశీధర్

గార్ల, న్యూస్‌టుడే: బయ్యారంలోని గిరిజన బాలుర వసతిగృహంలో వంటమనిషిగా ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఎస్. రాము(28) అనే యువకుడు అదే వసతిగృహంలోని ఓ పన్నెండేళ్ల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు ఆ వ్యక్తిపై కేసును నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ రాజయ్య తెలిపారు. స్థానిక రక్షకభట నిలయంలో బుధవారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా బాలుడిపై లైంగికదాడికి పాల్పడినట్లు బాధిత బాలుడి తండ్రి వీరన్న రక్షకభట నిలయంలో ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండు నిమిత్తం ఇల్లెందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు తరలించినట్లు సీఐ వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వంశీధర్, హెడ్‌కానిస్టేబుల్ ముల్కూరి వెంకటరెడ్డి, కానిస్టేబుల్ అనిల్ పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు, గొలుసుకట్టు దుకాణదారుల బైండోవర్

ఇల్లెందు, న్యూస్‌టుడే: పట్టణంతోపాటు మండలంలో గొలుసుకట్టు దుకాణాలు నడుపుతున్న 12 మందిని, గొడవలు చేసే అవకాశం ఉన్న 3 రౌడీషీటర్లను ఇల్లెందు సీఐ వేణుచందర్ బుధవారం బైండోవర్ చేశారు. రూ.2లక్షల చొప్పున పూచికత్తుతో తహసీల్దార్ శ్రీనివాసన్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా బైండోవర్ చేశామన్నారు. మరికొందరిని కూడా బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు రాజు, కొమురెల్లి, సతీశ్ పాల్గొన్నారు.

నకిలీ పాస్ పుస్తకాల కేసులో వీఆర్వో సస్పెన్షన్

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: నకిలీ పాస్ పుస్తకాల కేసులో అశ్వారావుపేట మండలం కన్నాయిగూడెం వీఆర్వో సస్పెండయ్యారు. 20 రోజుల క్రితం దమ్మపేట మండలంలో వెలుగులోకి వచ్చిన నకిలీ పాస్ పుస్తకాల కేసులో కె.నరసింహారావు అరెస్టయిన అంశం విదితమే. ఈ నేపథ్యంలో తహసీల్దార్, ఆర్డీవో నివేదికల మేరకు కలెక్టర్ వీఆర్వో నరసింహారావును సస్పెండు చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయానికి ఆదేశాలు అందాయి. నరసింహారావును నకిలీ పాసు పుస్తకాల కేసులో 20రోజుల క్రితం సత్తుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఆయన జుడిషియల్ రిమాండులో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనను సస్పెండు చేస్తూ ఉన్నతాధికారులు అరెస్టయిన తేదీ నుంచి సస్పెన్షన్ అమలు చేసినట్లు అధికారులు తెలిపారు.

బస్సును ఢీకొని యువకుని మృతి



ప్రమాదంలో మృతిచెందిన సైదులు



రహదారి పక్కకి దూసుకెళ్లిన బస్సు

కొణిజర్ల, న్యూస్‌టుడే: కొణిజర్ల మండల పరిషత్తు సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బొట్లకుంటకు చెందిన గుగులోత్ సైదులు(25) ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి ఖమ్మం వైపు బయలుదేరాడు. కొణిజర్ల మండల పరిషత్తు దాటిన తరువాత ముందున్న వాహనాన్ని అధిగమించబోయి ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సును ఢీకొట్టాడు. ఈ సంఘటనలో సైదులు తల రహదారికి బలంగా తాకడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమయంలో బస్సు ఒక్కసారిగా రహదారి పక్కకి దూసుకెళ్లింది. ఆ సమయంలో బస్సులో 30 మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. వారంతా ప్రమాదం నుంచి బయటపడ్డారు. సైదులు ట్రాక్టర్ డ్రైవరుగా పనిచేసేవాడు. ఎస్సై కృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

మట్టి గణపతి మహోన్నత గణపతి

భారతీయ సంస్కృతిలో వినాయక చవితిది ప్రత్యేక స్థానం... పార్వతీదేవి నలుగు పిండితో బొమ్మను తయారు చేసి ప్రాణంపోసి వినాయకుడ్ని సృష్టించినట్లు శాస్త్రం వెల్లడిస్తోంది. ఇందుకు ప్రతీకగా వినాయక చవితికి మట్టి, పిండి, పసుపుతో గణపతిని తయారు చేసి పూజించటం ఆచారం. ప్రకృతి ఇచ్చిన వాటిని తిరిగి ప్రకృతికి ఇవ్వటం ఈ పండగలో పరమార్థం. విఘ్నేశ్వరుడు ప్రకృతి దేవుడు... ఈ శాస్త్రీయతను విస్మరించిన కొందరు పోటాపోటీ విగ్రహాలతో మూలాలనే మరచిపోతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు ఏర్పాటు చేసి.. వాటిని చెరువుల్లో నిమజ్జనం చేయటం ద్వారా జలవనరుల స్వచ్ఛతకు చేటు తెస్తున్నారు. దీంతో అవగాహనపరులైన పలువురు చైతన్య బాటవైపు అడుగులేస్తున్నారు. మట్టి గణపతులనే పూజించేలా అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.


లక్ష్మీప్రసన్న గీసిన లంబోధరుడు


బి.రేణుక గీసిన చిత్రం


అనూష వేసిన చిత్రం


ఇ.సుష్మిత గీసిన గణపతి

విఘ్నేశాయ.. బహురూపాయ


నవ్య వేసిన వినాయకుడి చిత్రం

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి గణపతిని కొలుద్దాం, నీటి కాలుష్యాన్ని కాపాడుదాం, మట్టి వినాయక రావయ్య, కాలుష్యాన్ని నివారించవయ్యా అంటూ మధిరలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన చిన్నారులు తమ చిత్రలేఖనం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చారు. మట్టి వినాయకుడినే పూజిద్దామంటూ పలువురు చిన్నారులు తమ అభిప్రాయాలను తెలియజేస్తే వివిధ ఆకృతుల్లో ఉన్న వినాయకుడి చిత్రాలను గీచి నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుడు వద్దు. . మట్టి వినాయకుడే ముద్దు. అని పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ చిత్రాలను గీచారు. ఈ ఏడాది నిర్వహించే వినాయక చవితికి తాము సైతం మట్టి విగ్రహాలనే పూజిస్తామంటూ వారు ముక్తకంఠంతో అంటున్నారు.

-మధిర, న్యూస్‌టుడే

ఆ బాలుడు.. గణపతి లోలుడు!

మట్టి గణపయ్యల తయారీలో ముస్లిం బాలుడు

“ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు.. మట్టి గణపతే ముద్దు ”

దమ్మపేట, న్యూస్‌టుడే

తన చిట్టి చేతులతో గట్టి మేలు తలపెడుతున్నాడో చిన్నారి. ముస్లింల కుటుంబంలో జన్మించి మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాడు. చిన్నతనం నుంచి వినాయకునిపై ఉన్న అమితమైన ప్రేమతో ఎంతో శ్రద్ధగా మట్టితో చిట్టి గణపతులను తయారు చేసి పరిసర ఇళ్ల వారికి పంచుతున్నాడు. ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న దమ్మపేటకు చెందిన ఎస్.కె.పరహాన్‌కు పుట్టినప్పటి నుంచే మాటలు రావు. వినికిడి లోపమూ ఉంది. ఇవేవీ అతని ఉత్సాహానికి ఆటంకం కాలేదు. ఏటా కూడలిలో వినాయక చవితి వేడుకల్లో ఈ పసివాడే ప్రధాన ఆకర్షణ. తానే స్వయంగా తయారు చేసిన మట్టి ప్రతిమను ఆభారీ గణపయ్యకు తోడుగా ఉంచుతాడు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటాడు. ప్రస్తుతం పరహాన్ జ్వరం బారినపడినా.. పట్టు విడవకుండా వినాయకుడి విగ్రహాలను తయారు చేస్తున్నాడు.

దమ్మపేట యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏటా వెయ్యి మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. పర్యావరణానికి హాని చేసే రసాయన మిశ్రమ విగ్రహాలను విడనాడాలని అందరికి సూచిస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ యువకులు ఇలా మట్టి విగ్రహాలను అందిస్తూనే ఉన్నారు. మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారం చేస్తున్నారు.


తాను తయారు చేసిన మట్టి గణపయ్యలతో పరహాన్


జైబోలో పర్యావరణ గణపతి

మట్టి గణపతి విగ్రహాల తయారీతో పర్యావరణ పరిరక్షణలో తన వంతు చేయూతనిస్తున్నాడు సత్తుపల్లి మండలం గౌరిగూడెంకు చెందిన యువకుడు దివి శ్రీనివాస్. సత్తుపల్లి పాత సెంటర్ ఉన్నత పాఠశాలలో చిత్రోపాధ్యాయుడైన ఆయన తన ఖాళీ సమయాన్ని ఇలా పర్యావరణ హితానికి వినియోగిస్తున్నారు. ఏటా నెల రోజుల ముందు నుంచే మట్టి గణనాథుల తయారీలో ఆయన నిమగ్నమవుతున్నారు. ఆరేళ్లుగా వివిధ ఆకృతుల్లో శ్రీనివాస్ మట్టి గణపతులను తయారుచేస్తూ పలువురి మన్ననలు అందుకున్నారు. ఎలాంటి అచ్చులు వినియోగించకుండా నల్లమట్టి, వరిగడ్డి, వరి ఊకను విగ్రహాల తయారీకి వినియోగిస్తున్నారు. మట్టి విగ్రహాలు తయారీని పాఠశాలలోని తన విద్యార్థులకూ నేర్పించారు. కొందరు విద్యార్థులు ఇప్పటికే శ్రీనివాస్ వద్దకు వచ్చి అతను తయారు చేసే విధానాన్ని నేర్చుకుంటున్నారు.

సత్తుపల్లి, న్యూస్‌టుడే


మట్టి గణపతికి రూపమిస్తున్న శ్రీనివాస్




రంగులద్దక పోయినా ఎంత ముద్దుగానో..

సమాజం కోసం మేము సైతం..


మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

పర్యావరణ హితాన్ని కోరుతూ మల్లవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాల తయారీతో ప్రత్యేకత చాటుతున్నారు. మట్టి విగ్రహాలతోనే ఇళ్లల్లో పూజలు చేయాలని, రసాయనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాల నిమజ్జనంతో పర్యావరణానికి అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయని గ్రామంలో అవగాహన కల్పించారు. విద్యార్థులంతా సమష్టిగా నల్లమట్టితో విగ్రహాలను తయారుచేసి పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరితోపాటు ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లాడ, న్యూస్‌టుడే


మట్టి గణపయ్యలను పాఠశాలలో తయారు చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



గంగ కన్నీరు పెడితే గణపతికి కోపం రాదా..

మధిర పట్టణం, న్యూస్‌టుడే

[illegible]

మట్టి గణపతుల వినియోగంతోనే మేలు

కోనా జగదీష్, సంజీవని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు



[illegible] ...లను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. లడక్‌బజారులో ప్రజా సైన్స్‌వేదిక, శ్రీశ్రీ పూజిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోనూ ఆరేళ్లుగా ఏటా వెయ్యికిపైగా మట్టి వినాయక ప్రతిమలను సొంతంగా తయారు చేయించి [illegible]

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

అవ్వా విజయలక్ష్మి, ప్రజా సైన్స్ వేదిక బాధ్యులు, న్యాయవాది



[illegible] ...రణానికి హాని కలిగించడం విఘ్నేశ్వరుడికి కూడా నచ్చదని వివరిస్తున్నాం.

చిట్టి బుర్రల్లో.. గట్టి ఆలోచనకు కృషి


విగ్రహాలను తయారు చేయిస్తున్న పీడీ శ్రీనివాస్

ఒకప్పుడు మట్టి విగ్రహాలను ఊరికి ఒకటి, రెండు ప్రతిష్ఠిస్తే.. నేడు వీధికో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఓ పాఠశాల ఉపాధ్యాయుడు.. పర్యావరణ హిత గణపయ్య ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. విగ్రహాన్ని ఇళ్లల్లోనే తయారు చేసి పూజించేలా నేటి తరంలో చైతన్యాన్ని పెంపొందిస్తున్నారు కొణిజర్ల ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న దొండపాటి శ్రీనివాస్. పిల్లలతో ఆటలను ఆడించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపైనా విద్యార్థుల్లో అవగాహనను పెంపొందిస్తున్నారు. ప్రతి వినాయక చతుర్థి సందర్భంగా పాఠశాలల్లో కొత్తదనంతో విగ్రహాన్ని తయారుచేసి.. విద్యార్థులకు పర్యావరణంపై దృష్టి మరల్చేవిధంగా ప్రయత్నిస్తున్నారు. ఒక ఏడాది మట్టితో.. మరో ఏడాది కూరగాయాలతో.. ఇంకో ఏడాది ఆకులతో.. ఇలా వినూత్న వినాయక ప్రతిమను తయారుచేస్తున్నారు. స్థానిక చెరువు మట్టిని పాఠశాలకు తెప్పించి విగ్రహాన్ని తయారుచేసే విధానాన్ని నేర్పడమే కాకుండా.. విద్యార్థులతో తయారు చేయించి పండగ రోజున వాటిని పూజించేలా ప్రయత్నిస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా పీడీకి సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ‘న్యూస్‌టుడే’తో మాట్లాడుతూ.. ‘పర్యావరణహిత విగ్రహాలను ఏర్పాటుచేస్తేనే మంచిది. ఇప్పటి నుంచే విద్యార్థులకు ప్రకృతిలో దొరికే వివిధ వస్తువులను తీసుకుని వినాయక ప్రతిమను తయారచేసేలా కృషిచేస్తున్నాం. వంటింట్లో దొరికే కూరగాయలతో వినూత్న గణపయ్యను ఎలా తయారు చేయొచ్చో చిట్టి బుర్రల్లో జొప్పించాం. మట్టితోనూ చిన్న చిన్న విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఆ విగ్రహాలను తమ ఇళ్ల వద్ద పూజించేందుకు వినియోగిస్తున్నారు. ఈ ఆలోచన ముున్ముందు మంచి ఫలితాలను ఇస్తుంద’న్నారు.

కొణిజర్ల, న్యూస్‌టుడే

మా చిట్టి గణపయ్య..


గార్ల జీహెచ్‌ఎస్‌లో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో ఉపాధ్యాయనిలు, విద్యార్థినులు

‘ఈ నెల 25న వినాయక చవితి పండుగ జరగనుంది. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకే ప్రాధాన్యతను ఇవ్వాలి. భక్తులంతా ఈ దిశగా ఆలోచించాలని’ గార్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయినీ మణిబెన్‌కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. గురువారం పర్యావరణ పరిరక్షణ కోరుతూ మట్టి వినాయక విగ్రహాలతో గార్ల పట్టణంలోని వీధుల్లో ప్రచార ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు శాంతి, సుభాషిణి, భారతి, భవాని, రమణ, ఎస్.పద్మ, విద్య, నాగమణి, కవిత, లలిత, రాజకుమారి, వై.పద్మ పాల్గొన్నారు.

-గార్ల, న్యూస్‌టుడే

జై పర్యావరణ హిత గణేశా!

మట్టి ప్రతిమలే వినియోగించాలని కాలుష్య నియంత్రణ మండలి ప్రచారం

కొత్తగూడెం

వినాయక నవరాత్రి ఉత్సవాల సందడి ప్రారంభమైంది. ఉభయ జిల్లాల్లో ప్రధాన నగరం, పట్టణాలుగా ఉన్న ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, పినపాక తదితర ప్రాంతాల్లో యువత చవితి పందిళ్ల ఏర్పాట్లలో నిమగ్నమైంది. వారం రోజుల నుంచి పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు పందిళ్లను తీర్చిదిద్దుతున్నారు. వినాయక చవితి, నవరాత్రుల్లో ప్రతిష్ఠించే విగ్రహాల సంఖ్య ఏటికేడు పెరుగుతూ వస్తోంది. నవరాత్రులు ముగిసిన తర్వాత విగ్రహాలను నిమజ్జనం చేయడం ఓ సవాల్‌గా మారుతోంది. విగ్రహాల నిమజ్జనానికి జల వనరులే ఆధారమవుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు చుట్టుపక్కన ఉన్న ఖమ్మం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాలుగా ఉన్న కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్ నుంచి కూడా పదుల సంఖ్యలో విగ్రహాలను భద్రాచలం గోదావరి నదికి తీసుకొస్తారు. ఇక్కడ గోదావరిలో నిమజ్జనం చేసి అనంతరం భద్రాద్రి రామయ్యను దర్శనం చేసుకొని వెళతారు.

గత ఏడాది భద్రాద్రిలో 530కి పైగా..

గత ఏడాది భద్రాచలం సమీపంలో గోదావరి నదిలో 530కి పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. చిన్నాచితకా విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తున్నా పెద్దవన్నీ గోదావరిలోనే నిమజ్జనం చేస్తారు. దీంతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరిపీచు, వైట్ సిమెంట్, విగ్రహాలను ఏర్పాటుకు వాడిన ఇనుప చువ్వలతోపాటు వివిధ రకాల రసాయనాలు, రంగులు గోదావరి నీటిలో కలిసిపోతున్నాయి. రంగు విగ్రహాలు పర్యావరణానికి మాత్రం పెనుముప్పుగా పరిణమిస్తోంది. గోదావరిలో జలచరాలు చనిపోతున్నాయి. రసాయనాలు కరిగిన నదుల్లో నీటిని తాగడం వల్ల జంతు మరణాలు కూడా సంభవిస్తున్నాయి. మరోపక్క పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వాయు కాలుష్యం, నీటి కాలుష్యం దేశంలోనే ఎక్కువ శాతం ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మన వంతు బాధ్యతగా మట్టి వినాయకులను పూజించాలి.

కాలుష్య నియంత్రణ మండలి ప్రచారం ఇలా..

సహజసిద్ధ రంగులతో తయారుచేసిన మట్టి గణపతిని పూజిద్దాం.

వాడిన పూజ సామగ్రిని విగ్రహాలతోపాటు నీళ్లలో పడేయవద్దు. ఆకులు, ఇతర ఫల హారాల వల్ల నీళ్లు కలుషితం కావడంతో పాటు కొన్ని రకాల నీళ్లలోని జీవరాసులు చనిపోతాయి.

మట్టి విగ్రహాలను మాత్రం నీళ్లలో నిమజ్జనం చేసి మిగిలిన వస్తు పరికరాలను, ఇనుప చువ్వలను, చెక్క ముక్కలు, పత్రి బయట పడేయాలి.

మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా చూడాలని, లౌడ్ స్పీకర్లను వినియోగించడాన్ని మానేయాలి.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ‘జై పర్యావరణ హిత గణేశా!’ అంటూ ప్రచారం చేపట్టింది.

ముప్పు తప్పించాలి

పర్యావరణానికి ఎలాంటి ముప్పు లేకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వం ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా భావించి పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకోవాలని సూచించింది. వినాయక నవరాత్రి ఉత్సవాలకు మట్టి ప్రతిమలే వినియోగించాలని పిలుపునిచ్చింది.



కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం

మట్టి విగ్రహాలను వినియోగించాలి

రవిశంకర్, పర్యావరణ ఇంజినీర్

మట్టి విగ్రహాల ఏర్పాటుతో పరోక్షంగా పర్యావరణానికి మేలు చేసినవారవుతారని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఇళ్లలో పూజ చేసుకునేందుకు గత ఏడాది 3 వేలు విగ్రహాలను అందించాం. ఈ ఏడాది కూడా పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం. గోడపత్రికలు, కరపత్రాలు, సదస్సుల రూపంలో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కూడా మట్టి విగ్రహాలను ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి.

నేడు ఖమ్మంలో 21వేల మట్టి విగ్రహాలు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఖమ్మం నగరంలో నగర పాలక సంస్థ, వివిధ సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. నగరపాలకసంస్థ ద్వారా 50డివిజన్లకు ఐదువేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. ఎన్‌ఆర్‌ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాలను, స్తంభాద్రి ఉత్సవ సమితి, పోలాస్, జీవిమాల్, పెరుమాళ్ల సిల్క్, శ్రీచైతన్య కళాశాలల ఆధ్వర్యంలో 15వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రతి డివిజన్‌కు వంద చొప్పును కేటాయించారు.


మట్టి విగ్రహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్, మేయర్ పాపాలాల్, కార్పొరేటర్లు

మట్టిమేల్ తలపెట్టవోయ్

‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో అవగాహన

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భావితరాల కోసం ప్రకృతిని కాపాడుదామని, మట్టి విగ్రహాలనే వాడి కాలుష్యాన్ని తగ్గిద్దామని క్రాంతి విద్యాలయం అధినేత సోమరౌతు శ్రీనివాసరావు అన్నారు. ‘ఈనాడు, ఈటీవీ తెలంగాణ’ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని చర్ల రోడ్డులోని క్రాంతి విద్యాలయం విద్యార్థులు విగ్రహాల తయారీ, పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విషపూరిత రసాయణాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి తరని హాని కలిగిస్తాయన్నారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. పదేళ్లుగా పాఠశాలలోని విద్యార్థుల ద్వారా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల పుట్టిన రోజులకు చాక్లెట్‌లు, బిస్కెట్‌లు పంపిణీ చేయకుండా మొక్కలను పంపిణీని చేయిస్తున్నామని అన్నారు. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో బుధవారం, గురువారాల్లో సుమారు వెయ్యి మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మట్టితో విగ్రహాలను తయారు చేయడం నేర్పించి వారిచేత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని పలు కాలనీలో విద్యార్థులు తిరుగుతూ మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని ప్రదర్శన చేపట్టారు. అనంతరం కాలనీలోని ఇళ్లల్లో పంపిణీ చేశారు. ప్రదర్శన కార్యక్రమంలో విద్యాలయం నిర్వాహకులు సమత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు



విగ్రహాలు పంపిణీ చేస్తున్న పాఠశాల సిబ్బంది




సాల్మన్‌ను అభినందిస్తున్న నాయకులు

బాధ్యతలు చేపట్టిన డీజీఎం సాల్మన్

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్)గా డి.సాల్మన్ బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఇప్పటిదాకా పనిచేసిన శ్రీనివాస్ సూపర్‌బజార్ ఎండీగా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఉద్యోగబాధ్యతలు చేపట్టిన సాల్మన్‌కు గుర్తింపు సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

సుకుమార్‌కు సన్మానం

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: కార్పొరేట్ ఏరియా పరిధిలోని కోల్ టెస్టింగ్ ల్యాబ్‌లో కెమిస్టుగా పనిచేస్తున్న సుకుమార్ ఉద్యోగ విరమణ నేపథ్యంలో గుర్తింపు సంఘం బుధవారం ఆయన్ను సన్మానించింది. పూలమాలలు, శాలువాతో సత్కరించింది. తెలంగాణ బొగ్గుగనికార్మిక సంఘం నాయకులు ఆకునూరి కనక రాజు, కాపుకృష్ణ, కొమరయ్య, గౌస్, వినయ్, నర్సింగ రావు, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం నుంచి ఆరుగురు రాష్ట్ర కార్యవర్గంలోకి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గంలోకి కొత్తగూడేనికి చెందిన ఆరుగురు నాయకులు ఎన్నికయ్యారు. 21, 22 తేదీల్లో రాష్ట్ర మహాసభలు రామగుండంలో జరిగాయి. రాష్ట్ర కోశాధికారిగా రాజారావు, ఉపాధ్యక్షునిగా విజయగిరి శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎలగొండ రఘు, కర్ల వీరాస్వామి, సాంస్కృతిక కార్యదర్శిగా సమ్మయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.రమేష్‌బాబు కొత్తగూడెం నుంచి ఎన్నికయ్యారు. తమపై ఉంచిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తామని వారు తెలిపారు.

ఇల్లెందు ఏరియాలో సింగరేణి అధికారుల పర్యటన

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఇల్లెందు ఏరియాలో సింగరేణి డైరక్టర్ ఆపరేషన్స్ కె.చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా 21 ఇంకె్లన్ భూగర్భగనిలో జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఇతర అధికారులతో కలిసి దిగారు. కార్మికులు పని చేస్తున్న ప్రదేశాలను పరిశీలించారు. గనిలో రక్షణ గాలి తదితర విషయాలను ఆరా తీశారు. అనంతరం ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని కార్మికులు, అధికారులు సమష్టి కృషితో సాధించాలని సూచించారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పాదకత, బొగ్గు రవాణాపై దృష్టి సారించాలన్నారు. సంస్థను లాభాల భాటలో నడిపించేందుకు అన్ని రంగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు, అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయగూడెం ఉపరితల గనిని సందర్శించేందుకు బయల్దేరారు. కార్యక్రమంలో ఏజెంట్ బి.వెంకటేశ్వర్లు, మేనేజర్ సాయిప్రసాద్ పాల్గొన్నారు.


21 ఇంక్లైన్ గనిలోకి దిగేందుకు వస్తున్న డైరెక్టర్ ఆపరేషన్స్, జీఎం

కార్మికులకు లాభాల్లో వాటాను చెల్లించాలని వినతి


మణుగూరు: గని మేనేజరుకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు


కొత్తగూడెం: ఇన్‌ఛార్జి గని మేనేజర్ రవికిరణ్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న నాయకులు

పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: సింగరేణి కార్మికులకు లభాల్లో 30 శాతం వాటాను చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మణుగూరులోని ఓసీ 2, 4, కొండాపురం భూగర్భ గనుల మేనేజర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఉప జనరల్ సెక్రటరీ నామా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఉత్పత్తి లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమిచడం వల్లే సంస్థ లాభాల్లో వచ్చిందని గుర్తుచేశారు. 2015-16 సంవత్సరానికి గాను సంస్థ 60 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 1066.13 కోట్లు లాభాలను ఆర్జించడంతో కార్మికులకు వాటాలను పంచినట్లు గుర్తుచేశారు. 2016-17 సంవత్సరానికి గాను 62 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తిని సాధిస్తే 395.38 కోట్లు మాత్రమే లాభాలు వచ్చాయని యాజమాన్యం చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు వాటాను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ రాంగోపాల్, నాయకులు వీరస్వామి, నజీరుద్దీన్, శ్రీను, అలీం, రామ నర్సయ్య, నాగ రాజు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి యాజమాన్యం లాభాల్లో వాటాను చెల్లించాలని ఇఫ్టూ అనుబంధ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లాభాల్లో కార్మికులకు 30శాతం బోనస్‌గా ప్రకటించాలని అన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ను సవరించకుండా సింగరేణిలో ఎన్నికలకు వెళ్లడం అప్రజాస్వామికమని అన్నారు. పెరుగుతున్న ఖర్చులు, జీతభత్యాలు ఆధారంగా 100శాతం న్యూట్రలైజేషన్ ఇవ్వాలని, కనీసం 30శాతం తగ్గకుండా లాభాల్లో వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపరితలగనులను రద్దుచేసి భూగర్భగనులను ఏర్పాటు చేయాలన్నారు. వారసత్వ ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకున్న వారందరికి మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.విశ్వనాథం, నాయకులు రామటెంకె అశోక్, కాపుకృష్ణ, సంజీవరావు, చంద్రయ్య, సుబ్బరాజు, నర్సింహ, రాములు, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవలాభాలను ప్రకటించాలని వినతి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బుధవారం గనులు, డిపార్ట్‌మెంట్ల దగ్గర ఆందోళన చేసి అధికారులకు వినతిపత్రాలను సమర్పించింది. గత సంవత్సరం కన్నా ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేసినప్పటికీ లాభాలను తక్కువగా చూపించడం ఏమిటని నాయకులు ప్రశ్నించారు. వాస్తవ లాభాలను చూపించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ డిప్యూటీ ప్రధానకార్యదర్శి డి.శేషయ్య, కార్పొరేట్ కార్యదర్శి వంగా వెంకట్, నాయకులు అప్పారావు, రాజయ్య, వీరాస్వామి హాజరయ్యారు.

ఎన్నికల్లో తెబొగకా సంఘానికి తగిన బుద్ధి చెప్పాలి

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెబొగకా సంఘానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.త్యాగరాజన్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నేటికీ నెరవేర్చకపోవడంతోపాటు వారి అంతర్గత కుమ్ములాటాలు, కోర్టు వ్యవహారాలు జైళ్లకు వెళ్లడంతోనే కాలాన్ని వృథా చేశారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలను ఎలాంటి చట్టబద్ధత లేకుండా ప్రకటించి కావాలనే కుట్రలో భాగంగానే పోగొట్టి కార్మికుల ఊసురును మూటకట్టుకున్నారన్నారు. ఏళ్లుగా సంస్థలో క్యాడర్ స్కీం, పదోన్నతులు లేక కార్మికులు ఆందోళన, మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికలను జరగకుండా అనేక కుట్ర రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. వారసత్వ ఉద్యోగాల విషయంలో 1981 అగ్రిమెంట్‌ను అమలు చేయాలని జాతీయ సంఘాలు ఎంత మొత్తుకున్న పట్టించుకోలేదన్నారు. తెబొగకాసం ఏకపక్ష నిర్ణయాలతో కార్మికులు విసిగిపోయారని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో అన్ని ఏరియాల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చీమల వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు జానీ, వైస్ ప్రెసిడెంట్ చిన్నా, మహబూబ్, పోర్ లీడర్ సుదర్శన్ కోరి, నందకిశోర్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.త్యాగరాజన్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన కమిటీ

పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టబీజీకేఎస్) కొండాపురం గని నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సేఫ్టీ కమిటీకి 12 మంది, ఫిట్ కమిటీకి 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నట్లు తెలిపారు. మణుగూరులోని అన్ని గనులకు నూతన కమిటీలను ఎన్నుకుని వచ్చే ఎన్నికలలో టీబీజీకేఎస్ సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు. వారసత్వ ఉద్యోగాలు సాధించి తీరతామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు విద్యాసాగర్, రామారావు, మధుకుమార్, నాగెళ్ళి, ప్రతాప రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ వివరాలను గని మేనేజరుకు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి




మొక్క నాటుతున్న నారాయణ, అధికారులు

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: సింగరేణి ఏరియా పరిసరాలలో ప్రతి కార్మికుడు పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఏరియా ప్రత్యేక అధికారి నారాయణ తెలిపారు. బుధవారం ఏరియా వర్క్‌షాపులో నిర్వహించిన 'స్వచ్ఛ పక్వాడ్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగులు, అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేయటంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని.. మొక్కలను విరివిగా నాటి స్వచ్ఛమైన వాతావరణం కోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి రేవు సీతారాం, సూర్యనారాయణ రాజు, నర్సిరెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


తాత్కాలిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న తాత్కాలిక కార్మికుల వేతనాలు, సంక్షేమంపై జాతీయ సంఘాలు రాంచీలో జరిగే జేబీసీసీఐ సమావేశంలో యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావాలని ఇఫ్టూ అనుబంధ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య, బ్రాంచి కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటైన బ్రాంచి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. 2016-17 సింగరేణి వార్షిక లాభాల్లో తాత్కాలిక కార్మికులకు బోనస్ చెల్లించాలనీ, పదోవేతన ఒప్పందంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ నెల 24న సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో సింగరేణి తాత్కాలిక, లోడింగ్, ఆన్‌లోడింగ్ కార్మికుల సమస్యలపై సమావేశం ఏర్పాటు కానుందనీ, ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జాతీయ సంఘాలు తాత్కాలిక కార్మికుల సమస్యలపై ఇకనైనా కళ్లు తెరవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బ్రాంచి కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కోయగూడెం పిట్-1 పరిశీలన

టేకులపల్లి(ఇల్లెందు), న్యూస్‌టుడే: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితల గని పిట్-1 పనులను డైరెక్టర్(వోపీ) చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఓబీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ సంస్థ ప్రీ వే బిన్, షిఫ్టింగ్ పనులను సెప్టెంబర్ 15 లోపు పూర్తిచేయాలని నిర్దేశించారు. అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనిచేసి అయినా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. విధులు నిర్వహించేప్పుడు కార్మికులు రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాణ్యతను పరిశీలించారు. జీఆర్‌ఎన్ గుత్తేదారు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్దేశించిన లక్ష్యం 2.5 మిలియన్ టన్నుల ఉత్పత్తికిగానూ 10 షావెల్స్‌తో పని చేస్తున్నామన్నారు. పనులు నిర్వహించేప్పుడు నిర్లక్ష్యం, రక్షణ లేకుండా పనులు చేయవద్దని సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా జీఎం లక్ష్మీనారాయణ, పీవో వేణుగోపాల్, మేనేజర్ కృష్ణయ్య, పీఈ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


కోయగూడెం ఉపరితల గని పిట్-Iను పరిశీలిస్తున్న డైరెక్టర్, అధికారులు



సర్కారు బళ్లలో గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'కంప్యూటర్ విద్య' మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఆరంభంలో అన్నీ హంగులతో పాఠశాలల్లో ప్రత్యేక గదుల్లో బోధన చేయగా.. ఆ తర్వాత తలుపులు తీసే పరిస్థితి లేకుండా పోయింది. కనీసం శిక్షణ ఇచ్చే సిబ్బంది కూడా లేరు. ఫలితంగా, రూ. కోట్ల విలువైన పరికరాలు, గదులు దుమ్ముపట్టి పోతున్నాయి. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి కంప్యూటర్ తరగతులు కొనసాగేలా చూస్తేనే పేద విద్యార్థులకు కంప్యూటరు విజ్ఞానం అబ్బుతుంది. ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితిపై 'ఈనాడు, ఈటీవీ' ప్రత్యేక కథనం.

రూ.కోట్ల పరికరాలు దుమ్ముపాలు..

ప్రస్తుతం రెండు జిల్లాల్లో 291 పాఠశాలల్లో కంప్యూటర్ సామగ్రి వృథాగా దుమ్ముపడుతోంది. ఒక్కో పాఠశాలలో కంప్యూటర్ గది ఏర్పాటుకు రూ.లక్ష వరకు ఖర్చు కాగా.. 11 కంప్యూటర్లు, జనరేటర్, కుర్చీలు, విద్యుదీకరణకు రూ.2 లక్షల ఖర్చుచేశారు. 291 కేంద్రాల్లో రూ.8.73 కోట్ల పరికరాలు వృథాగా పడిఉన్నాయి. ఇప్పటికైనా కొద్ది పాటు మరమ్మతులు చేస్తే విద్యార్థులకు ఉపయోగపడతాయి. ఇలాగే మూలనపడేస్తే ఆ నిధులన్నీ బూడిదలో పోసినట్లే.

సర్కారు బడుల్లో రూ.కోట్ల విలువైన సామగ్రికి దుమ్ము

ఉభయ జిల్లాల్లో 291 పాఠశాలల్లో ఇదీ పరిస్థితి



ఏన్కూరు ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్లు

కంప్యూటరు మిథ్య

ఈనాడు ఈటీవీ తెలంగాణ కథనం

ఏన్కూరు, న్యూస్‌టుడే

కార్పొరేటు పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో పాటు, కంప్యూటర్ పరిజ్ఞానం బోధనలో దూసుకుపోతుండగా.. ఈ సాంకేతికతను సర్కారు బడుల్లో ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వం తలచింది. పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో పలు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. 2005లో 'నిట్' సంస్థ ద్వారా రాష్ట్రంలో 1,000 పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కంప్యూటర్ ప్రయోగశాలలను సిద్ధం చేసింది. అందులో బోధించేందుకు ప్రత్యేక సిబ్బంది నియామకానికీ చేయూతనిచ్చింది. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలు, గురుకులాల్లో ఈ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక శిక్షణ సిబ్బందితో ఐదేళ్ల పాటు తరగతులు పూర్తిస్థాయిలో నిర్వహించారు. పిల్లలు కూడా ఆ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విజ్ఞానం పెంచుకున్నారు. పాఠశాల నుంచి నేరుగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి వంటి పెద్దలకు సందేశాలు పంపించడంతో పాటు వివిధ అంశాలపై పట్టుసాధించారు. దీనితోపాటు కంప్యూటర్‌పై పట్టు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభనూ చాటారు. తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని తమ స్నేహితులు, కుటుంబసభ్యులకు కూడా తెలియజేసేందుకు ఉత్సాహం చూపారు. ఐదేళ్లపాటు సజావుగా సాగిన ఆ విద్య 2010లో నిట్ సంస్థ ఒప్పందం పూర్తికావడంతో ఆగిపోయింది.

రెండో విడత నుంచి నత్తనడకే....

నిట్ సంస్థ తర్వాత ఏడాదిపాటు ఏ సంస్థ మళ్లీ కాంట్రాక్ట్ తీసుకోకపోవడంతో 2011 వరకు కంప్యూటరు విద్య పడకేసింది. ఆ తర్వాత ఐఈజీ సంస్థకు ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పజెప్పడంతో 60 పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్ విద్య ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని 291 పాఠశాలలకు వ్యాపించింది. అప్పటి వరకు మండలానికి రెండు పాఠశాలల్లో మాత్రమే ఈ విద్య అందుబాటులో ఉండగా.. రెండో విడతలో ఈ సంఖ్య ఐదుకు చేరింది. కొత్తగా గదులను నిర్మించాలనే ప్రతిపాదనను తెరపైకి తేవడంతో 2012 వరకు మళ్లీ పరిస్థితి స్తబ్ధుగా మారింది. 'ఐఈజీ' ద్వారా కంప్యూటర్ బోధనకు వీలుగా గది, ఒక్కో పాఠశాలకు 11 కంప్యూటర్లు, జనరేటర్, కుర్చీలు, పుస్తకాలు, విద్యుదీకరణ.. ఇలా మళ్లీ అన్నీ హంగులను ఆయా పాఠశాలల్లో కల్పించడంతో పాటు శిక్షణకు ఇద్దరిని నియమించారు. 2012 నుంచి మూడేళ్లు సజావుగా సాగిన కంప్యూటరు విద్య.. ఆ తర్వాత శిక్షణ ఇచ్చే సిబ్బందికి జీతాలు రాకపోవడంతో మళ్లీ పడకేసింది. కొన్నిచోట్ల ల్యాబ్‌లను మూసేశారు. 2015 వరకు అడపాదడపా నత్తనడకన విద్యా బోధన సాగింది. ఆ తర్వాత నుంచి కంప్యూటరు గదుల తలుపులు తీసే నాథుడే కరవయ్యారు. 2015 ఆరంభంలో ప్రభుత్వం పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి కొనసాగించే ప్రయత్నం చేసినా.. అది అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వ విద్యను పటిష్ఠం చేయాలనే సంకల్పంతో ముందుకు దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం అయినా కంప్యూటర్ విద్యపై దృష్టిపెట్టాలని, గ్రామీణ విద్యార్థులు సాంకేతికపరంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

కంప్యూటర్ విద్య లేకపోవడం తీరని లోటు

వేణు, గణితం ఉపాధ్యాయుడు, తిమ్మారావుపేట



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రస్తుత రోజుల్లో కార్పొరేటుగా దీటుగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. పదో తరగతిలో 10 పాయింట్లు సాధించడం, ట్రిపుల్ ఐటీలో ప్రవేశ అర్హత పొందడం, క్రీడల్లో జాతీయస్థాయికి ఎదగడం, సాంస్కృతిక రంగాల్లో కూడా ప్రావీణ్యం పొందుతున్నారు. ఇన్ని ఉన్నా కంప్యూటర్ యుగంలో ఆ బోధనకు దూరం కావడం సర్కారు బడుల్లో లోటు కనిపిస్తోంది. కంప్యూటరు విద్య సక్రమంగా కొనసాగే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది.

రెండేళ్లు శ్రద్ధగా నేర్చుకున్నా

ప్రవల్లిక, 9వ తరగతి, ఏన్కూరు



మాది జూలూరుపాడు మండలం వినోభానగర్. ఆరో తరగతి నుంచి ఏన్కూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్నాను. 6, 7 తరగతుల్లో కంప్యూటర్ శిక్షణ కూడా ఉంది. సాధారణ తరగతులతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కూడా చక్కగా నేర్చుకున్నాం. 8, 9వ తరగతుల్లో శిక్షణ లేకపోవడంతో ఆ వసతిని వినియోగించుకోలేక పోతున్నాం. రెండేళ్లు నేర్చుకున్న విజ్ఞానం కూడా మరిచిపోతున్నాం. కంప్యూటర్ శిక్షణ తరగతులు పునఃప్రారంభం చేసి మా వంటి విద్యార్థులకు న్యాయం చేయాలి.

కంప్యూటర్ విద్యను కొనసాగించాలి

సాయికిరణ్, 10వ తరగతి, జడ్పీఎస్ఎస్, తిమ్మారావుపేట



సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ రోజుల్లో కంప్యూటర్ విద్య చాలా అవసరం. దీన్ని పట్టణ ప్రాంతాల్లో పాఠశాలల్లో, వివిధ కేంద్రాల్లో నేర్చుకోవడానికే వీలుంటుంది. గ్రామాల్లో మాకు ఆ వసతి లేదు. కనీసం పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు అయినా ఉపయోగపడేలా మరమ్మతులు చేయించాలి. మాకూ సాంకేతిక పరిజ్ఞానం అందించాలి.

నిరుపయోగంగా ఉన్నాయి..

పావని, 9వ తరగతి, తిమ్మారావుపేట



మా పాఠశాలలో 11 కంప్యూటర్లు, పక్కా కంప్యూటర్ గది, జనరేటర్ ఉన్నాయి. ఇప్పుడవి నిరుపయోగంగా ఉన్నాయి. కనీసం శిక్షణ ఇచ్చే సిబ్బందిని నియమించినా కొంత వరకు ఆ కంప్యూటర్లు మాకు ఉపయోగపడతాయి. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను కొనసాగించాలి.

ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి

అనీష, 10 తరగతి, బీఆర్‌పురం



ప్రభుత్వమే అన్నీ పాఠశాలల్లో కంప్యూటర్ బోధన ప్రవేశపెట్టాలి. ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించాలి. ఐదేళ్లకోసారి వివిధ సంస్థలకు ఒప్పందం కుదుర్చుకోవడంతో ఆ తర్వాత విద్య అగమ్యగోచరంగా మారుతోంది. ఇప్పుడు ఆ అవకాశాన్ని మేం కోల్పోతున్నాం. భవిష్యత్తు తరాల కోసమైన పక్కా కంప్యూటర్ విద్యను కొనసాగించాలి.

ఖమ్మం జిల్లా	
ఉన్నత పాఠశాలలు	223
విద్యార్థులు	21079
భద్రాద్రి	
ఉన్నత పాఠశాలలు	145
విద్యార్థులు	13512

జన చైతన్యం కోసమే జానపదం: జేసీ

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబింప చేసేదే జానపదమని, జనచైతన్యం కోసం జానపదం పుట్టిందని జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్ అన్నారు. బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలో సీతారామ కళ్యాణ మండపంలో జానపద జాతర-2017 ఉత్సవాన్ని నిర్వహించారు. జిల్లా సమాచార పౌరసంబంధాల, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. తొలుత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరులకు స్తూపానికి నివాళులు అర్పించి ర్యాలీగా మండపానికి చేరుకున్నారు. జేసీ రాంకిషన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. జనంలోంచి పుట్టిందే జానపదమని, ప్రకృతి నుంచి వచ్చిన స్పందనగా అభివర్ణించారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే జానపదాల్ని పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఎక్కడైన జానపదాలతోనే ప్రజలు ఆకర్షితులవుతారన్నారు. తెలంగాణ సాధనలో జానపద కళాకారులు గజ్జెకట్టి, చిందలేస్తేనే ప్రజలు చైతన్యమై ఉద్యమాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లారన్నారు. రాష్ట్రం సాధనలో జానపద పాటలు కీలకమని తెలిపారు. కళాకారులు డబ్బులు ఆశించరని చప్పట్లు ఆశిస్తారని, కళాకారుల్ని గౌరవించాలని కోరారు. రాష్ట్రంలో కళాకారుల్ని మంచి గౌరవం ఉందన్నారు. జానపద కళాకారులు ఏ సందర్భంలోనైన అద్భుతమైన పాటను పాడే శక్తి ఉందని కోతలు, నాట్లు, ప్రకృతి ఒడిలో ఉన్నప్పుడు ఎలాగైన పాటలు పాడుతారన్నారు. అనంతరం తానా సభకు ఎంపికైన కళాకారుల్ని, కళాకారుల్ని తీర్చిదిద్దుతున్న గురువుల్ని శాలువతో సత్కరించి అభినందించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు.. కళాకారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంత సంస్కృతిని ఇనుమడింపజేశాయి. 'కుండలు కుండలు మామయ్య..' అంటూ ముత్తవరం ధనలక్ష్మి ప్రేక్షకుల్ని రంజింపజేశారు. గుమ్మడి పూసే... గుమ్మడి కాసే... అంటూ రెజినా చిన్నారులు అదరగొట్టారు. నేలరాలిన మందరాలు అంటూ పల్లెనృత్యంతో పాయం ముత్తయ్య బృందం నృత్యప్రదర్శన చేశారు. ఓయమ్మ అంటూ కళాకారుల దీనగాథను సిద్దెల ఉస్సేన్ పాడి ఆకట్టుకున్నారు. డీఏవీ విద్యార్థుల ప్రదర్శన అలరించింది.

గుర్తింపు కార్డులివ్వాలి... డప్పు, వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని సిద్దెల ఉస్సేన్ కోరారు. నృత్య ప్రదర్శన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన కళాకారుల సాదకబాధకాలు తెలియజేశారు. అత్యవసర సమయంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని, అందుకు నిదర్శనమే ఈ కార్యక్రమం అన్నారు. డీపీఆర్వో శ్రీనివాసరావు, కళాకారులు సిద్దెల రవి, కేటీపీఎస్ అధికారులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేసీ



నృత్య ప్రదర్శన చేస్తున్న డీఏవీ విద్యార్థులు



రెజినా విద్యార్థుల నృత్య ప్రదర్శన



మట్టి విగ్రహాలను పరిశీలిస్తున్న జేసీ రాంకిషన్

పర్యావరణాన్ని కాపాడండి

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే ప్రకృతిని ప్రేమించేతత్వాన్ని అలవర్చుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని జేసీ రాంకిషన్ అన్నారు. పాల్వంచ ఆశ్రమ పాఠశాలలో పాల్వంచ, కొత్తగూడెం, ములకలపల్లి, బూర్గంపాడు మండలాల్లో విద్యార్థులకు నేషనల్ గ్రీన్‌కోర్, జిల్లా సైన్సు విభాగం, ఆశ్రమ పాఠశాలలు సంయుక్త ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహ తయారీపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులందించారు. వినాయక చవితి ప్రకృతి పండగని, మన అలవాట్లతో ప్రకృతికి హాని తలపెట్టవద్దని సూచించారు. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలు వాడకం వల్ల జల, వాయు కాలుష్యం జరుగుతుందని తెలిపారు. జిల్లా సైన్సు అధికారి ఎస్.చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో జిల్లా విద్యాశాఖ వంద శాతం లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఏటీడీవో లక్ష్మణ్‌బాబు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, సంపత్‌కుమార్, సరస్వతి, శివరామకృష్ణ, పద్మాకర్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Junior Inter STUDY PLAN

CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6

2) Hydrogen bond, types

3) Dipole moment def., applications

4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** **SAQs:** 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముమ్మందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్లధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్తింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నేరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు


జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

చుకుచుకు కాదు... రయ్ రయ్!



కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్‌డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు
– గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?
- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?
శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!
- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?
రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...
కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?
రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!
- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V ☐☐	5. పెళ్లి	V ☐☐
2. గెలుపు	V ☐☐	6. అమ్మకం	V ☐☐
3. ఖరీదు	V ☐☐	7. నమ్మకం	V ☐☐
4. ఆశ్చర్యం	V ☐☐	8. పద్ధతి	V ☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

జవాబులు:
సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం
కవలలేరి: ఖ,గ
చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!
సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?
- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.
- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



కందకం తవ్వుతున్న యంత్రానికి అడ్డుగా గిరిజనులు

పోడు భూముల వివాదం

ముసలిమడుగు (బూర్గంపాడు), న్యూస్‌టుడే: ముసలిమడుగు పరిధిలోని అడ్డరోడ్డు, సందెళ్లరామాపురం ప్రాంతాలలో పోడు భూములపై వివాదం తలెత్తింది. ఈ ప్రాంతంలో అటవీప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని చెట్లు నాటేందుకు అటవీశాఖాధికారులు కందకం తవ్వించే పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఆ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులు కందకం పనులను అడ్డుకున్నారు. ఈ వ్యవహారంపై ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. తమకు పోడుభూముల పట్టాలున్నాయని, మరికొందరికి పట్టాలు రావాల్సి ఉందని స్థానికులు పేర్కొన్నారు. భూములు అటవీశాఖ పరిధిలో ఉన్న కారణంగా చెట్లు పెంచేందుకు పనులు చేపట్టామని అటవీశాఖ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. బుధవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి కొందరు నాయకులు ఈ వివాదాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఆయన స్వయంగా వచ్చి పోడు భూములను పరిశీలించారు. అర్హులెవరికీ అన్యాయం జరుగకుండా చూస్తానని హామీనిచ్చారు. తెరాస, గిరిజన నాయకులు పి.నరేంద్ర, బొర్రా రాఘవులు, భూక్యా మోహన్‌రావు, కుర్సం వెంకన్న, కాసులమ్మ, తంగెళ్ల లక్ష్మి, పొడియం ఆదిలక్ష్మి, పాయం భద్రమ్మ, తదితరులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు తమ పరిస్థితులను వివరించారు.



వివాదంపై స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు '**దొండకాయ పల్లీ ఇగురు**' మీచేతి వంట '**మిక్స్‌డ్ వెజ్ పికిల్**', '**ఆలూ తోటకూర వేపుడు**', జస్ట్ ఎ మినిట్ '**క్యాప్సికం ఫ్రిట్టర్స్**' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లూ మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాటినీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడో క్రిస్ప్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.


భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు



వ్యవసాయ రంగంలో కూలీల సమస్య వల్ల పంటల్లో కలుపు నివారణకు కలుపు మందుల వాడకం వినియోగం పెరుగుతోంది. కలుపు మందుల పిచికారీలో జాగ్రత్తలు పాటించకపోతే రైతులకు ఆర్థిక నష్టంతోపాటు కలుపు నివారణ కూడా సరిగా జరగదని ఖమ్మం ఏరువాక్ డాట్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

వాడకంలో జాగ్రత్తలు: గాలి ఎదురుగా పిచికారి చేయకూడదు. గాలి వేగం అధికంగా ఉన్నప్పుడు పిచికారీ చేయకూడదు. పక్క పొలాల్లో పత్తి, కూరగాయలు, ఆకుకూరలు ఉన్నప్పుడు 2,4-డి సంబంధిత రసాయనాలు వాడకూడదు. చాళ్లలో పిచికారీ చేసేటప్పుడు పైరు మీద పడకుండా కలుపు మొక్కల మీద మాత్రమే పడే విధంగా పిచికారీ చేయాలి. ఏ పైరుకు సిఫారసు చేసిన మందును ఆ పైరుకు మాత్రమే వాడాలి. సిఫారసు చేసిన మోతాదుకు మించి వాడకూడదు. కలుపు నిర్మూలనకు రసాయనాలను ఇతర సస్యరక్షణ మందులతో కలిపి వాడకూడదు.

కలుపు మందులు వాడినప్పటికీ వంద శాతం కలుపు నిర్మూలన సాధ్యం కాదు. అవసరాన్ని బట్టి అంతరసేద్యం చేసి మిగిలిన కలుపును నివారించాలి. సస్యరక్షణ మందుల వాడకంలో మాదిరిగా కలుపు మందులను వాడే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. పిచికారీ చేసేటప్పుడు పొగతాగకూడదు. తమలపాకు, వక్క పొడి నమలకూడదు. కలుపు మందులు పిచికారీ చేసే సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి. పొలంలో ఉన్న కలుపు మొక్కలను బట్టి కలుపు మందులను ఎంపిక చేసుకొని పిచికారీ చేసుకోవాలి. మందు వాసన పీల్చకుండా ముఖానికి ముసుగు ధరించాలి. శరీరంపై మందు పడితే వెంటనే సబ్బుతో కడుక్కోవాలి. మందు పిచికారీ లేదా చల్లేటప్పుడు, రైతు విషప్రభావానికి గురైతే వెంటనే డాక్టర్ దగ్గరకు ఉపయోగించిన మందు డబ్బాతో సహా తీసుకెళ్తే వైద్యుడు విరుగుడు మందును ఇవ్వగలుగుతాడు. రసాయనాలను చేతితో కలుపకూడదు. మందు పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలి. పైరు పిలకదశ, వెన్ను దశలో ఈ మందులు వాడకూడదు.

తేలిక, గరప నేలల్లో తక్కువ మోతాదులోనూ, సేంద్రియ పదార్థాలు ఎక్కువగా ఉన్న నల్లరేగడి నేలల్లో ఎక్కువ మోతాదులో మందులు వాడాలి. కలుపు మందులు వాడేందుకు స్ప్రేయర్లను ప్రత్యేకంగా వాడాలి.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు



కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండంతొలిచే పురుగు బెడద తగ్గుతుంది.

మొక్క మొలకెత్తిన 10-40 రోజుల వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్లమీద గుడ్లు పెడతాయి.

ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకువస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

లార్వాలు ఎదుగుతున్న కొద్దీ లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.


వ్యాయామం చేయాలంటే ముళ్ల పొదలను తొక్కుతూ వెళ్లాల్సిందే


చిన్నపిల్లల జారుడు బల్ల దీనావస్థ ఇది


పిచ్చి మొక్కలతో నిండిపోయిన రాశివనం

ఈ ఐటీడీఏకి ఏమైంది

నిర్వహణ అస్తవ్యస్తం.. పట్టించుకోని అధికారులు

భద్రాచలం, న్యూస్‌టుడే

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏ దారిలో చూసినా పిచ్చి మొక్కలు పొదలతో అపరిశుభ్రత తాండవిస్తు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒకప్పుడు నర్సరీగా ఉపయోగించిన స్థలంలో పొదలు గుబురుగా పెరగడంతో ఇటుగుండా క్వార్టర్స్‌కు వెళ్లేవారు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇందులో పాములు తిరుగుతున్నాయని వాపోతున్నారు. గతంలో పని చేసిన అధికారులు ఇక్కడి సిబ్బంది పిల్లల కోసం ఏర్పాటు చేసిన పార్క్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది. ఆటపాటల కోసం ఉన్న క్రీడా సామగ్రి వద్దకు వెళ్లే దారి లేకుండా ముళ్ల పొదలు పెరిగాయి. జారుడు బల్ల రేకులు ఊడిపోయాయి. ఉద్యోగులు విరామ సమయంలో వ్యాయామం నిమిత్తం ఆడుకునేందుకు పదేళ్ల కిందట బాడ్మింటన్ కోర్టును ఏర్పాటు చేసినప్పటికీ దీని చుట్టు పిచ్చి మొక్కలు పెరిగాయి. పూలు పండ్ల జాతుల మొక్కలను పెంచేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాశివనం ఎందుకూ పనికి రాకుండా మారింది. పీఎమ్మార్సీకి వెళ్లే మార్గంలో 20 కొత్త మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వీటి చుట్టూ పొదలు పెరిగి ఇవి మరుగున పడ్డాయి. హరితహారంలో భాగంగానైనా ఉపాధి హామీ పథకంలోనైనా పిచ్చి మొక్కలను తొలగిస్తే ఐటీడీఏ ప్రాంగణంలో పరిశుభ్రత పరిఢవిల్లుతుంది. ఇలా చేస్తే ఇక్కడ ఉన్న చెట్లు హరితహారం మొక్కలతో పచ్చగా కళకళలాడుతు కనిపిస్తుంది.

ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: అవరోధాలు తలెత్తాయనే మనోవేదనతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని ఎస్పీ అంబర్ కిషోర్ ఝా కానిస్టేబుల్ రమేష్‌కు ధైర్యం చెప్పారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జూలూరుపాడులో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ ప్రమాదవశాత్తు కాలును కోల్పోయారు. పరిస్థితిని తెలుసుకున్న ఎస్పీ ఆరోగ్యభద్రత ద్వారా కృత్రిమంగా కాలు ఏర్పాటు చేయడానికి దోహదం చేశారు. బుధవారం రమేష్ కుటుంబ సమేతంగా కార్యాలయానికి వచ్చి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కృత్రిమంగా ఏర్పాటు చేసిన కాలు పనితీరును ఆరా తీశారు. పోలీసుల సంక్షేమం విషయంలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.


కానిస్టేబుల్ కృత్రిమ కాలును పరిశీలిస్తున్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

పోటాపోటీగా తలపడ్డారు

పాల్వంచగ్రామీణం, న్యూస్‌టుడే: కేటీపీఎస్ ఐదు, ఆరు దశల ఆధ్వర్యంలో జరుగుతున్న టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ టోర్నమెంట్ క్రీడలు పోటాపోటీగా జరుగుతున్నాయి. క్రీడాకారులు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. బుధవారం క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ పూర్తయ్యాయి. ఆయా విభాగాల్లో ప్రథమ స్థానం కోసం క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు.


క్యారమ్స్‌లో పోటీ

విజేతలు వీరే...

క్యారమ్స్ టీం ఈవెంట్ విభాగంలో కేటీపీఎస్ ఓఅండ్‌ఎం జట్టు ప్రథమ స్థానం సాధించగా, కేటీపీఎస్ ఐదు, ఆరు దశలు ద్వితీయ స్థానం, వీఎస్ఆర్సీ(హైదరాబాద్) తృతీయ స్థానం సాధించాయి.

టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ విభాగంలో భూపాలపల్లి మొదటి స్థానం కైవశం చేసుకోగా, వీఎస్ఆర్సీ(హైదరాబాద్) జట్టు రెండో స్థానం, కేటీపీఎస్(ఓఅండ్‌ఎం) జట్టు మూడో స్థానం సాధించింది. టేబులు టెన్నిస్ న్యాయ నిర్ణేతలుగా ఎస్‌కే సోందు, అశోక్ వ్యవహరించగా, క్యారమ్స్‌కు సోమయ్య, ప్రభాకర్‌లు వ్యవహరించారు. ఈ టోర్నీని ఐదు, ఆరు దశల సీఈ టీఎస్ఎన్ మూర్తి, క్రీడల అధికారి లోహితాఆనంద్, వీరస్వామి, వైటీ ఎంకే రాజు తదితరులు పర్యవేక్షించారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగొద్దు

నవరాత్రి సమీక్ష సమావేశంలో ఎస్పీ అంబర్ కిషోర్ ఝా


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: 'గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. నవరాత్రులయ్యేంత వరకు ఏ ఒక్కచోట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోడానికి ఆస్కారమే ఉండొద్దు. బక్రీదు సైతం ఇదే రోజుల్లో వస్తున్న నేపథ్యంలో ఇబ్బందులకు తావులేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉంటున్నాం కాబట్టి నిఘా ఏర్పాటు చేయాలి. హైవేలలో బందోబస్తు ఏర్పాటు చేయాలి. చెక్‌పోస్టులను పెట్టి ప్రతీ వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలి. ఇందులో ప్రతీ పోలీసు భాగస్వామి కావాల'ని ఎస్పీ అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో పాటించాల్సిన నియమాలను ఆదేశించారు. ప్రతీ ఠాణా పరిధిలోని విఘ్నేశ్వర మంటపాలను ఆ ప్రాంతంలోని ఎస్‌హెచ్‌ఓలు కనీసం రెండుసార్లయినా పరిశీలించారు. మంటపాల వద్ద పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించాలి. పూజలకు వచ్చే మహిళలపై అకృత్యాలకు, అల్లర్లకు పాల్పడకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో దొంగతనాలకు పాల్పడే ప్రమాదమున్న క్రమంలో దొంగలపై నిఘా ఏర్పాటు చేయాలి. గల్లీల్లో గస్తీ పెంచడమే కాకుండా పెట్రోలింగ్‌ను విస్తృతం చేయాలి. ఇతర ప్రాంతాల నుంచి దొంగల ముఠా వచ్చి చోరీలకు పాల్పడే అవకాశమున్న నేపథ్యంలో అనుమానితులపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు ఎవరైనా అనుమానాస్పదంగా కన్పిస్తే తగిన విచారణ కొనసాగించి అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ముస్లిం, హిందూ మతపెద్దలను పిలిపించి వారితో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ నియమాలను వర్తింపచేస్తూ రోడ్డుకు అడ్డంగా మంటపాలు లేకుండా చూడాలన్నారు. ఉత్సవ కమిటీలను పిలిపించి అన్ని రకాల అనుమతులు పొందేలా చూడాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యేంత వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏఎస్పీ సునీల్ దత్, కొత్తగూడెం, మణుగూరు డీఎస్పీలు బి.సురేందర్‌రావు, బిల్లా అశోక్‌కుమార్, ఇతర సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

29న ఖమ్మానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సన్నాహక సమావేశం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: మరో ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 29వ తేదీన ఖమ్మంలో నిర్వహించనుంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి ఆరోజు ఖమ్మం రానున్నారు. ఈమేరకు జిల్లా అధికార యంత్రాంగానికి ఇప్పటికే ఎన్నికల కమిషన్ నుంచి సమాచారం అందింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈఓ సహా సంబంధిత అధికారులతో ఖమ్మంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. 2018 ఏప్రిల్ లేదా మే మాసంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 2018 ఆగస్టు నాటికి గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగియనుంది. అంతకు ముందుగానే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముందస్తు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గత ఎన్నికల నిర్వహణ సమయంలో ఎంత ఖర్చు అయింది. ఈసారి ఎన్నికల నిర్వహణకు ఎన్ని నిధులు అవసరం అవుతాయో నివేదికలు పంపాలని ఇటీవల జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈఓలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ కోరింది. ఆ మేరకు ఎన్నికల కమిషన్‌కు నివేదికలు పంపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు గతంలో బ్యాలెట్ పత్రం విధానంలో నిర్వహించారు. పంచాయతీ ఉప ఎన్నికల్లో మాత్రం ఈవీఎంలు వినియోగించారు. వచ్చే ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు వాడాలా... ఈవీఎంలు ఉపయోగించాలా అనే అంశంపై చర్చించనున్నారు. 2013లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో దశల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా నిర్వహించారు. 2018లో ఎన్నికలు రెండు జిల్లాల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా ఎన్ని దశల్లో నిర్వహించాలనే అంశంపైనా సమావేశంలో చర్చించనున్నారు. రెండు జిల్లాల్లో అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సులు (సైజుల వారీగా) వివరాలు, ఇంకా ఎన్ని బాక్సులు కావాలి, ఎన్నికల నిర్వహణకు సిబ్బంది ఏమేరకు అవసరం అవుతారు.. వారికి శిక్షణ తరగతులు నిర్వహించటం, పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను పంచాయతీలు, వార్డులు వారీగా సిద్ధం చేయటం వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వానికి అందాయి. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయటంపై ఇంకా విధాన నిర్ణయం, మార్గదర్శక సూత్రాలు జారీ కాలేదు. కొత్తగా పంచాయతీలు ఏర్పాటు చేయాల్సి వస్తే ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలి...పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు నిర్ణయించేందుకు అనుసరించాల్సిన విధానం తదితర అంశాలపైనా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.